


సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 16 అక్టోబర్ 2022 ఆదివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 240



## మనిషికి ఒకటే తల...
# ఏపీకి రాజధాని అమరావతే!

### ఉత్తరాంధ్ర రౌండ్ టేబుల్ సమావేశంలో టిడిపి నేతల గళం

- ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించడానికే మూడు రాజధానుల ప్రకటన: అచ్చెన్నాయుడు
- అమరావతి రైతుల పాదయాత్రకు ఘన స్వాగతం పలుకుదాం: అశోక్ గజపతిరాజు
- జగన్‌రెడ్డి ఓ శాడిస్టు... జనం ఏడిస్తే ఆయనకు ఆనందం: అయ్యన్నపాత్రుడు
- విశాఖలో జరిగింది మార్జాల గర్జన: బండారు సత్యనారాయణమూర్తి
- వైసిపి మూడున్నరేళ్ల పాలనలో ఉత్తరాంధ్రకే అత్యధిక నష్టం: ఎంపి రామ్మోహన్
- జగన్ ఓ ఫ్యాక్షనిస్టు... ప్రాంతాల మధ్య గొడవలు పెట్టడం ఆయన నైజం: నిమ్మకాయల చినరాజప్ప

4

**కొట్టేసిన ఆస్తులు కాపాడుకోవడానికే వైసీపీ గర్జన**

మాజీ మంత్రి నక్కా ఆనందబాబు



వివరాలు 7వ పేజీలో..

**మత గ్రంథాలను అవమానించిన జగన్‌రెడ్డి**

యువనేత నారా లోకేష్



వివరాలు 7వ పేజీలో..

**పౌర హక్కులను కాలరాస్తున్న సునీల్ కుమార్**

హైకోర్టు న్యాయవాది గూడపాటి



వివరాలు 6వ పేజీలో..

# మహాపురుషుడి మైలురాళ్లు



## శాసన మండలి రద్దు

ప్రజాధనం వృథా అరికట్టాలని 1985లో శాసన మండలిని రద్దుచేసిన అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్థన్

## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## బాల సంజీవని

'బాల సంజీవని' పథకం అమలు చేయడం ద్వారా 7 లక్షల మంది తల్లులకు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


అధికార వికేంద్రీకరణతో
పరిపాలన వ్యవస్థను
ప్రజలకు దగ్గరగా చేసి
గ్రామాభ్యుదయ కార్యక్రమాలకు
నూతన స్ఫూర్తిని కల్గించాలన్న
ప్రయత్నమే మాండలిక
వ్యవస్థీకరణ విధానం.
#100YearsOfNTR #NTRLivesOn


మైనారిటీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
116
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం
హామీ : ముస్లిం మైనారిటీలకు అండగా ఉంటా
నేడు
మూడున్నరేళ్లలో 22 మంది
మైనారిటీల హత్య,
వేలాదిమందిపై దాడులు
మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

# మనిషికి ఒకటే తల... రాష్ట్రానికి రాజధాని అమరావతే!

- రౌండ్ టేబుల్ సమావేశంలో ఉత్తరాంధ్ర టిడిపినేతల గళం
- ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించడానికే మూడు రాజధానుల ప్రకటన: అచ్చెన్నాయుడు
- అమరావతి రైతుల మహా పాదయాత్రకు ఘనస్వాగతం పలుకుదాం: అశోక్ గజపతిరాజు
- జగన్ రెడ్డి ఓ శాడిస్టు... జనం ఏడిస్తే ఆయనకు ఆనందం: అయ్యన్నపాత్రుడు
- విశాఖలో జరిగింది మార్జాల గర్జన: బండారు సత్యనారాయణమూర్తి
- వైసిపి మూడున్నరేళ్ల పాలనలో ఉత్తరాంధ్రకే అత్యధిక నష్టం: ఎంపి రామ్మోహన్ నాయుడు
- జగన్ ఓ ఫ్యాక్షనిస్టు... ప్రాంతాల మధ్య గొడవలు పెట్టడం ఆయన నైజం: నిమ్మకాయల చినరాజప్ప



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - విశాఖపట్నం)

మనిషికి ఒకటే తల... రాష్ట్రానికి ఒకటే రాజధాని... అది అమరావతేనని ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ నేతలు నినదించారు. విశాఖలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యాన నిర్వహించిన ఉత్తరాంధ్ర రౌండ్ టేబుల్ సమావేశానికి అనూహ్య స్పందన లభించింది. విశాఖలో ఆస్తులను కొట్టేసేందుకు ప్రజలమధ్య విద్వేషాలు సృష్టించడానికి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నేతృత్వంలో వైసిపి నేతలు ఆడుతున్న మూడుముక్కలాటకు చెక్ చెప్పాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నేతలు ఏకగ్రీవంగా తీర్మానించారు. మూడు రాజధానుల పేరుతో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆడుతున్న జగన్నాటకానికి తెరదించుతూ అమరావతే ఏకైక రాజధాని అంటూ నేతలు గళం విప్పారు. అమరావతి రైతుల మహా పాదయాత్రకు ఘనస్వాగతం పలకాలని సీనియర్ నేతలు పిలుపునిచ్చారు.

## ప్రజలమధ్య విద్వేషాలు సృష్టించడానికే 3 రాజధానుల నాటకం: అచ్చెన్నాయుడు

ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించడానికే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మూడు రాజధానుల ప్రకటన చేశారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. విశాఖలో టీడీపీ కార్యాలయంలో ఉత్తరాంధ్ర రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్య విద్వేషాలకు రెచ్చగొట్టడానికి జగన్‌రెడ్డి రాజధాని పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. పేటీఎం బ్యాచ్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చి నిజమైన పాలనా వికేంద్రీకరణ చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుంది. అన్ని ప్రాంతాలకు సమాన దూరంలో ఉండాలనే అమరావతిని రాజధానిగా నిర్ణయించాం. అనుకోకుండా ఒక దోపిడీదారుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాడు. తెలుగు ప్రజలంతా బాధపడాల్సిన పరిస్థితులు వచ్చాయి. జగన్ ఒక ఫేక్ ముఖ్యమంత్రి. నోరు విప్పితే అన్నిఅబద్ధాలే. అమరావతిని రాజధానిగా అప్పుడు అంగీకరించిన జగన్ ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? 2024లో టీడీపీదే విజయం తథ్యమని సర్వేలు చెబుతున్నాయి. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి మరోమారు రాజకీయ లబ్ధి పొందడానికే 3రాజధానులను తెరపైకితెచ్చారు. మరోమారు రాష్ట్రం మోసపోకూడదన్నదే మా అభిమతం. ఒక్క పైసా ఆశించకుండా అమరావతి రైతులు 33వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణానికి ఉచితంగా ఇచ్చారు. రాష్ట్రానికి అన్ని విధాలుగా సమాన దూరం లో ఉంటుందని అమరావతిని రాజధానిగా చేశాం. ఈ విషయాన్ని శాసనసభలో నాలుగు రోజులు చర్చించాం. ఐదుకోట్ల మంది ప్రజలు, వైసీపీతో పాటు అన్ని రాజకీయ పార్టీలు ఆనాడు అంగీకరించాయి. ఆ రోజు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి కూడా అందుకు అంగీకరించారు. ఆతరువాత మాటమార్చారు. తెలుగుదేశంపార్టీ విశ్వసనీయతకలిగిన పార్టీ. ధర్మాన ప్రసాద్ పూటకొక మాట మాట్లాడు తుంటాడు. ఇన్నాళ్లు నోటికి గుడ్డ కట్టుకొని ఏమీ మాట్లాడని ధర్మాన.. నేడు జగన్మోహన్‌రెడ్డికి వంత పాడటం విడ్డూరంగా ఉందని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.



## గర్జనపేరుతో గాండ్రింపులు చేస్తున్నారు: అశోక్ గజపతిరాజు

వైసిపి నేతలు విశాఖలో గర్జన పేరుతో గాండ్రింపులు చేస్తున్నారని కేంద్ర మాజీమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు దుయ్యబట్టారు. మనిషికి ఒక్కటే తల... ఏపికి ఒక్కటే రాజధాని...అదే అమరావతి అని పేర్కొన్నారు. అమరావతి నుంచి అరసవల్లికి వచ్చే మహాపాదయాత్ర ఉత్తరాంధ్రలో అడుగుపెట్టిన వెంటనే ఘనస్వాగతం పలుకుదామని అన్నారు. అభివృద్ధి చేయకుండా వికేంద్రీకరణ అంటున్నారు, భోగాపురం రైతులు ఇచ్చిన భూములతో వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. రోజా మాట్లాడే భాష నేను మాట్లాడలేను. అటువంటి భాష వినే అదృష్టం లేకుండా నన్ను పార్లమెంటుకు పంపారని అన్నారు. అమ్మవారి ఆలయానికి ఎస్పీలువెళ్లకుండా డిప్యూటీ స్పీకర్ జేబులోతాళాలు పెట్టుకున్నారని, వైసిపి నేతల్లా బూతు సంస్కృతి తమది కాదన్నారు.

## జగన్ ఓ శాడిస్టు... జనం ఏడిస్తే ఆయనకు ఆనందం: అయ్యపాత్రుడు

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పెద్ద శాడిస్టు ఒకరు ఏడుస్తుంటే ఆయన నవ్వుతుంటారని మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు విరుచుకుపడ్డారు. విశాఖ రాజధాని ఎందుకో ధర్మాన, బొత్సలకు తెలియదు. సజ్జల ఏం చెబితే అదే మాట్లాడతారా? ఉత్తరాంధ్రలో పుట్టిన మీకు ఇక్కడ పరిస్థితి తెలుసు ఏంటో తెలియదా? రూ. 45వేల కోట్ల ప్రైవేటు భూములు విజయసాయిరెడ్డి కొట్టేశారు. గోపాలపట్నంలో రైతు బజారుతో సహా రూ.25వేల కోట్ల ఆస్తి తనఖా పెట్టేశారు. వీళ్లకు అధికారం ఎవడిచ్చారో అడగాల్సిన బాధ్యత మనది. విశాఖ పట్టణం పరిరక్షణ ఛైర్మన్ ఎవరో నాకు ఇంత వరకు తెలియదు. ఆయన ఏం పరిరక్షిస్తారు? ప్రాంతాలు విభేదాలు పెట్టడం నాకు ఇష్టం లేదు అమరావతే రాజధాని అని జగన్ రెడ్డి అసెంబ్లీలో ఓటు వేశారు. కాని నేడు మళ్లీ వైజాగ్ పరిపాలన రాజధాని అంటున్నారు. మూడు రాజధానులు ఎందుకో జగన్ రెడ్డి క్లారిటీ ఇవ్వడం లేదు. చంద్రబాబు హయాంలో నేను మంత్రిగా

(మిగతా వివరాలు 5, 6వ పేజీలో)

# మనిషికి ఒకటే తల... రాష్ట్రానికి రాజధాని అమరావతే!



ఉన్నప్పుడు వైజాగ్‌లో రామానాయుడు స్టూడియో కట్టారు. కాని నేడు వీళ్లు బెదిరించి దోచుకునే ప్రయత్నం చేశారు. రిషికొండ ప్రైవేట్ బీచ్ ను ప్రైవేటు పరం చేశారు. గర్జన మీటింగ్ కోసం స్కూళ్లకు, కాలేజీలు సెలవులిచ్చారు. కార్యక్రమానికి రావాలని ప్రతి ఒక్కరిని బెదిరించారు. పోలవరం చంద్రబాబు నాయుడు 72 శాతం పూర్తి చేస్తే మూడున్నరేళ్లల్లో ఒక్క శాతమైనా పూర్తి చేశారా? ఇరిగేషన్ మంత్రికి డయాఫ్రం వాల్ అంటే ఏంటో తెలియదు. 34వేల ఎకరాలు రాజధానికి త్యాగం చేశారు. వారిని ఓదార్చాల్సింది పోయి వారిపై కక్షసాధింపులు ఎందుకు? ఎవరైనా సెంటు భూమి పోతే ఊరుకుంటామా? రాజధాని రైతులు దేవుడు దగ్గరకు వెళితే తప్పేంటి? మా దేవుడు దగ్గరకు మీరెందుకు వస్తారని ఓ మంత్రి అంటారు? దేవుడు దగ్గర కూడా ఈ విభేధాలు ఎందుకని అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు.

## వైసిపినేతలది మార్జాల గర్జన: బండారు సత్యనారాయణమూర్తి

విశాఖలో వైసిపి నేతలు చేసింది మార్జాల గర్జన అని మాజీమంత్రి బండా సత్యనారాయణమూర్తి ధ్వజమెత్తారు. గర్జన ఎందుకు చేస్తున్నారో వారికే క్లారిటీలేదు . టీడీపీ హయాంలోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి జరిగింది. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకో, రైల్వే జోన్ సాధనకో గర్జన చేపడితే ఉత్తరాంధ్ర ప్రజలు హర్షించేవారు. స్టీల్ ప్లాంట్ కోసం ఉద్యోగులు ఆందోళన చేస్తుంటే పట్టించుకోకుండా.. ధర్మాన ప్రసాదరావు మద్దతివ్వడం నిజం కాదా? విశాఖలో జరిగిన అక్రమాలపై టీడీపీ సిట్ ఏర్పాటు చేస్తే తప్పుబట్టి, రెండో సారి సిట్ వేసిన జగన్‌రెడ్డి ఆ నివేదిక ఎందుకు బయటపెట్టడం లేదు? ఆ రిపోర్టు బయటపడితే.. జగన్‌రెడ్డి సహా కేబినెట్‌లోని సగం మంది జైళ్లకు వెళ్తారు. దసపల్లా, హయగ్రీవ, బేపార్క్, కార్తీకవనం, ఎన్.సి.సి సహా ఎన్నో అక్రమాల గురించి ఆ సిట్ స్పష్టంగా నివేదిక ఇచ్చింది. రూ.3200 కోట్లతో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకాన్ని జగన్‌రెడ్డి నాశనం చేయడం వాస్తవం కాదా?

మూడు రాజధానుల కోసం రాజీనామా చేస్తానంటున్న కరణం ధర్మశ్రీ.. తన సొంత నియోజకవర్గంలోని ప్రాజెక్టుల కోసం రాజీనామా చేసే ధైర్యం ఉందా? విశాఖలో రాజధాని ఏర్పాటు చేస్తాం. అందు కోసం ఇక్కడ బిల్డింగులు అద్దెకు తీసుకుంటామని మంత్రులు చెప్పడానికి సిగ్గుపడాలి. హైటెక్ సిటీలో సైబర్ టవర్స్ నిర్మాణ సమయంలో ఎందుకు అనుకుని ఆరోజు అనుకున్నాం. కానీ.. ఈ రోజు ఆ సైబర్ టవర్స్ ఎంత మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయో కనిపించడం లేదా? అదే ఉద్దేశంతో చంద్రబాబునాయుడు విశాఖలో మిలీనియం టవర్స్ నిర్మిస్తే జగన్‌రెడ్డి కంపెనీలన్నింటినీ పారదోలారు. ఇదేనా అభివృద్ధి అంటే? చంద్రబాబు విజన్ తో సబ్బవరంలో పెట్రో యూనివర్శిటీ, లా యూనివర్శిటీ, స్కిల్ డెవలప్ మెంట్ యూనివర్శిటీ ఏర్పాటయ్యాయి. జగన్ రెడ్డి మూడున్నరేళ్ల కాలంలో ఎక్కడైనా ఒక్క సంస్థనైనా ఏర్పాటు చేశాడా? కోతులు డాన్స్ చేస్తే.. అనకొండ లాక్కుపోయినట్లు... బొత్స సత్యన్నారాయణ అనే కోతి, ధర్మాన ప్రసాదరావు అనే కోతి, గుడివాడ అమర్నాథ్ అనే పిల్ల కోతి డాన్సులు చేస్తుంటే.. జగన్ రెడ్డి చుట్టూ ఉన్న భూముల్ని దొబ్బేస్తున్నాడు. పిట్టల దొర మాదిరిగా రాజీనామా డ్రామా ఆడుతున్న కరణం ధర్మశ్రీ సొంత నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మతులు కూడా చేయించలేకపోతున్నాడు. వైసీపీ నేతలకు అభివృద్ధిపై కనీసం అవగాహన లేదు, కనీస చిత్తశుద్ధీ లేదు. ఇలాంటి సన్నాసులు విశాఖను అభివృద్ధి పేరుతో రాద్ధాంతం చేయడం చూస్తే వీరి దుస్థితి చూసి నవ్వాలో ఏడవాలో తెలియని పరిస్థితి నెలకొందని సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు.

## జగన్ ఓ ఫ్యాక్షనిస్టు... గొడవలు పెట్టడం ఆయన నైజం: మాజీమంత్రి చినరాజప్ప

ముఖ్యమంత్రి జగన్ ఓ ఫ్యాక్షనిస్టు. గొడవలు పెట్టడమే అతని నైజం. రాష్ట్రం ఏమైపోయినా అయనకు బాధ లేదని మాజీ హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ధ్వజమెత్తారు. కేంద్రం, కోర్టులు అమరావతే రాజధాని అని చెప్పినా జగన్ కు బుద్ధి రావడంలేదు. విశాఖ రాజధాని సాధ్యంకాదని జగన్ కు తెలుసు. అయినా మొండిగా వ్యవహరిస్తున్నాడు. సిబిఐ దత్తపుత్రుడు, ఎ2 విజయసాయిరెడ్డిని పెట్టుకొని లబ్ది పొందాలని చూస్తున్నాడు. అమరావతి రైతుల పాదయాత్రకు ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. పాదయాత్ర ఈస్ట్ గోదావరి నుంచి వెస్ట్ గోదావరికి వస్తుంటే నిడదవోలులో వైసీపీ కౌన్సిలర్లు అడ్డు తగిలారు. అమరావతి రైతులకు వైసీపీ వారు వచ్చి మద్దతు తెలిపారు. అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్రలో టీడీపీ నాయకులంతా పాల్గొంటాం. వేలకోట్లు దోచుకున్న దొంగ జగన్ మాటలు నమ్మే పరిస్థితుల్లలో జనం లేరు. ఉత్తరాంధ్రపై జగన్ కు ప్రేమ ఉంటే ఈ మూడున్నర సంవత్సరాలలో ఏం చేశాడు? రైల్వే జోన్ రాలేదు. స్టీల్ ప్లాంట్ తరలిపోతోంది. ఇక్కడి భూములు కొట్టేయాలనే స్వార్థంతో జగన్ ఉన్నాడు. జగన్ కు ప్రజల కోసం పనిచేద్దామనే ఆలోచన ఏ కోశాన లేదని రాజప్ప దుయ్యబట్టారు.

## వైసిపి పాలనలో అత్యధికంగా నష్టపోయింది ఉత్తరాంధ్రే: ఎంపి రామ్మోహన్ నాయుడు

వైసీపీ మూడున్నరేళ్ల పాలనలో ఎక్కువగా నష్టపోయింది ఉత్తరాంధ్రేనని శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ ప్రాంత సమస్యలపై ఒక్క రోజూ కూడా ఏ వైసీపీ ఒక్క వైసీపీ నాయకుడు మాట్లాడలేదు. కానీ ఇప్పుడు రాజధాని పేరుతో ప్రజల మధ్య ప్రాంతీయతత్వం రెచ్చగొట్టేందుకు డ్రామాలాడుతున్నారు. రాజకీయ బలి తీసుకోవడానికి ఉత్తరాంధ్ర దొరికిందని వైసీపీ నేతలు నడుచుకుంటూ వస్తే చూస్తు ఊరుకోం. విశాఖకు రైల్వే జోన్ వస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని నాడు మనం పోరాడి కేంద్ర చేత ప్రకటన చేయించాం. కానీ నేడు వైసీపీ ఎంపీలు ఏనాడూ రైల్వే జోన్ పై కేంద్రంతో మాట్లాడింది లేదు. వెనుకబడిన ప్రతి జిల్లాకు రూ. 50 కోట్లు నిధులివ్వాలని కేంద్రం నిర్ణయించింది, కానీ ఒక్క రూపాయి కూడా రాలేదు. దీనిపై వైసీపీ మంత్రులు ధర్మాన, అమర్నాథ్, అప్పల రాజు, బొత్స ఎందుకు మాట్లాడలేదు? నాడు ప్రత్యేక హోదాపై నాడు మొరిగిన వైసిపి కుక్కలు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నాయి? ప్రత్యేక హోదాపై ఎందుకు పోరాటం చేయటం లేదో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. నేడు జే.ఏసీ. పేరుతో నేడు నాటకాలాడుతున్న వారే నాడు హోదాపై నాటకాలాడారు. ఆ మేధావి వర్గం ఈ మూడున్నరేళ్లో ఉత్తరాంధ్ర సమస్యలపై ఏ ఒక్క కార్యక్రమైనా చేశారా? విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ కోసం రాజీనామా చేస్తామని వైసీపీ నేతలంటున్నారు. మీకు రాజీనామా ఎలా చేయాలో తెలియకపోతే మేం డ్రాఫ్టు పంపిస్తాం. మిమ్మల్ని గెలిపించిన ఉత్తరాంధ్ర ప్రజలకు మూడున్నరేళ్లుగా చేసేందేమీ లేదు. ప్రజల్ని వచించినందుకు రాజీనామా చేయాల్సిందే.

## వికేంద్రీకరణ పేరుతో వైసిపి నాటకం: ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు

వికేంద్రీకరణ పేరుతో వైసీపీ నాటకాలాడుతోందని ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు పేర్కొన్నారు. అసలైన అభివృద్ధి వికేంద్రకరణ టీడీపీ హయాంలోనే జరిగింది. చంద్రబాబు నాయుడు సీఎంగా ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాల్లో అనేక పరిశ్రమలు



# పౌర హక్కులను కాలరాస్తున్న సునీల్‌కుమార్

- పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడండి!
- కళంకిత అధికారులకు కేంద్రబిందువుగా మారారు
- సిఐడిని ప్రతీకార చర్యలకు ఆయుధంగా మార్చారు
- డిఓపిటికి హైకోర్టు సీనియర్ న్యాయవాది గూడపాటి లేఖ

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 15: ఎపి సిఐడి చీఫ్ పివి సునీల్‌కుమార్ అధికార దుర్వినయోగానికి పాల్పడుతూ అంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకున్నారని ప్రముఖ హైకోర్టు న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సునీల్ కుమార్ అరాచక పర్వంపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రెనింగ్ (డిఓపిటి) కార్యదర్శికి గూడపాటి శనివారం ఒక లేఖ రాశారు. లేఖ సారాంశం ఇలా ఉంది. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్(సిఐడి) అధిపతిగా ఉన్న సునీల్‌కుమార్ ప్రతిపక్షాలపై ఉక్కుపాదం మోపుతూ అరెస్టులు, కస్టడీకి సంబంధించి రాజ్యాంగాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారు. ఎపిలో పివి సునీల్‌కుమార్ కళంకిత అధికారులకు కేంద్రబిందువుగా మారడం విస్మయానికి గురిచేస్తోంది. పివి సునీల్‌కుమార్ అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా డబ్ల్యుపి నెం.5176/22 ద్వారా పెనుమాక సుబ్బారావు గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. సునీల్ కుమార్ కేవలం అధికార దుర్వినియోగానికి పాల్పడటమేగాక మాత్రమే గాక సుబ్బారావు, అతని కుటుంబ సభ్యులను శారీరకంగా, మానసికంగా ఎలా వేధించాడో అపిటషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. సునీల్‌కుమార్ ఇండియన్ పోలీస్ సర్వీస్-2006 మాన్యువల్, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారు.



**నిబంధనలను తుంగలో తొక్కి కస్టోడియల్ టార్చర్!**

పౌరులను తప్పుడు కేసుల్లో ఇరికించి, వారిని కస్టోడియల్ టార్చర్‌కు గురిచేయడం, సెలెక్టివ్‌గా వేధించడంలో పివి సునీల్‌కుమార్ ముందంజలో ఉన్నారు. ఆర్నేష్ కుమార్ కేసులో గౌరవ బీహార్ హైకోర్టు మార్గదర్శకాలకు విరుద్దంగా వ్యవహరిస్తు న్నారు. అరెస్టులకు సంబంధించి భారత రాజ్యాంగం, సుప్రీం కోర్టు ఆదేశాలలో హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తూ అరెస్టులు చేస్తున్నారు. డికె బసు వర్సెస్ వెస్ట్ బెంగాల్ కేసులో గౌరవ న్యాయ స్థానం ఇచ్చిన తీర్పునకు విరుద్దంగా వ్యవహరిస్తున్నారు. పివి సునీల్ కుమార్ ప్రతీకారం తీర్చుకోవడానికి సిఐడి పోలీసులను ఆయుధంగా ఉపయోగిస్తున్నాడు. సిఆర్ పిసి చట్టాన్ని ఆయుధంగా ఉపయోగించి పౌరులను ఎంపిక చేసి వేధిస్తున్నాడు. అంధ్రప్రదేశ్ పోలీసు మాన్యువల్ ప్రకారం ఎపి పోలీస్ మాన్యువల్ స్టాం డింగ్ ఆర్డర్ 866-(1) ప్రకారం సిఐడి దర్యాప్తు చేయాల్సిన నేరాల తరగతి స్పష్టంగా పేర్కొన్నారు. సిఐడి విచారణ పరిధిలోకి రాని సోషల్ మీడియా కేసులను పివి సునీల్ కుమార్ విచారిస్తూ అధికార దుర్వినయోగానికి పాల్పడుతున్నారు.

**ఎంపికచేసి మరీ వేధిస్తున్నారు!**

జూన్ 2019 నుండి సిఐడి ఎఫ్ఐఆర్‌లను మాత్రమే నమోదు చేస్తోంది మరియు అదే కేసులలో ఛార్జిషీట్‌లను దాఖలు చేయలేదు. దీనినిబట్టి అంధ్రప్రదేశ్‌లోని పౌరులను ఎంపిక చేసి వేధించేలా పివి సునీల్ కుమార్ ఆధ్వర్యంలోని సిఐడి పనిచేస్తుందని చాలా స్పష్టంగా కనిపిస్తోంది. అరెస్టులు, కస్టడీకి సంబంధించి సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలు విస్మరిస్తూ ప్రాథమిక హక్కుల ఉల్లంఘునకు పాల్పడుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసులు చట్టం, నిబంధనలు, విధానాలకు లోబడి ప్రజల విస్తృత సంక్షేమం కోసం తమ విధులను నిర్వర్తించాలి. అయితే ఆంధ్రప్రదేశ్‌లో పివి సునీల్ కుమార్ ఆధ్వర్యంలోని సిఐడి పోలీసుల పనితీరు అందుకు విరుద్ధంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో సునీల్ కుమార్ నేతృత్వంలో సిఐడి అపఖ్యాతి పాలవడమే కాకుండా, నవ్వులపాలవుతోంది. సునీల్ కుమార్ పై తగు చర్యలు తీసుకొని ఎపిలో పౌరుల ప్రాథమిక హక్కులు కాపాడాల్సిందిగా డిఓపిటి కార్యదర్శికి గూడపాటి లక్ష్మీనారాయణ రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

# మనిషికి ఒకటే తల... రాష్ట్రానికి రాజధాని అమరావతే!

కంపెనీలు స్థాపించారు. కానీ నేడు వైసీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా గర్జన అంటూ డ్రామాలాడుతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటీకరణ చేసినపుడు, గంగవరం పోర్టు అదానీకి కట్టబెట్టినపుడు ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు గర్జన ఎందుకు చేయలేదు? అప్పుడు గర్జనలు చేయకుండా ఇప్పుడు నాటకాలాడుతారా? ఉత్తరాంధ్ర ప్రజలు చైతన్యవంతులే వైసీపీ మాయమాటల్ని నమ్మరు. రాజధాని కోసం 34 వేల ఎకరాలు ఇచ్చి రైతులు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారు. దాన్ని మనం గౌరవించాల్సిందే. నాడు ప్రతిపక్షంలో ఉన్నపుడు అమరావతే రాజధానిగా అంగీరించిన జగన్‌రెడ్డి నేడు వ్యతిరేకించటం సిగ్గుచేటు.

**రాష్ట్రంలో రాజ్యహింస సాగుతోంది: కళా వెంకట్రావు**

రాష్ట్రంలో రాజ్యహింస కొనసాగుతోందని మాజీమంత్రి కిమిడి కళావెంకట్రావు దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నవాళ్లు గర్జనలు చేయడం రాజ్యహింసే, రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు జగన్ ఏం సమాధానం చెబుతారు? న్యాయం చేయాల్సిన ముఖ్యమంత్రే రైతులను మోసం చేస్తున్నాడని అన్నారు.

**పోలవరం ఆపేసిన పాపం ఎవరిది?: శ్రీభరత్**

టీడీపీ హయాంలో 70శాతం పూర్తయిన పోలవరం నేడు అగిపోయింది, పదేళ్ల కిందటి పవర్ కట్లుట మళ్లీ చూస్తున్నామని టిడిపి నేత శ్రీభరత్ అన్నారు. రాష్ట్రంలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు అందోళన బాట పడుతున్నారు, ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని అన్నారు.

**విజయసాయికి ధారాదత్తం చేశారు: బుద్దా వెంకన్న**

ఉత్తరాంధ్రను విజయసాయిరెడ్డికి ధారాదత్తం చేశారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న దుయ్యబట్టారు. గుడివాడ అమర్నాథ్, విజయ సాయి రెడ్డి కలిసి విసన్నపేటలో 600 ఎకరాలు కొట్టే శారు, ప్రజల మధ్య విధ్వేషాలు సృష్టించడానికే మూడుముక్కలాట ఆడుతున్నారని తెలిపారు.

**సహజవనరులు కొల్లగొడుతున్నారు: సుజయకృష్ణ రంగారావు**

వైసిపి నేతలు విశాఖలో హరిత రిసార్ట్స్‌ను ధ్వంసం చేశారు.మన్యంలో లేటరైట్‌ఖనిజాన్ని కొల్లగొడుతున్నారు. వాటిని కప్పిపుచ్చుకోవడానికి మూడురాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని మాజీమంత్రి సుజయకృష్ణ రంగారావు పేర్కొన్నారు.

**తమ్మినేనిని తరిమి కొడతారు: రవికుమార్**

తమ్మినేనిని ఆముదాలవలసలో జనం తమిరికొడతారని మాజీ విప్ కూన రవికుమార్ అన్నారు. ధర్మానకు పేరులోనే ధర్మం.. చేతల్లో అంతా అధర్మమే. రాజ్యాంగంలో ఎక్కడైనా మూడు రాజధానుల ప్రస్తావన ఉందా? ఉత్తరాంధ్రను ఏ ప్రభుత్వం అభివృద్ధి చేసిందో మేధావులు తెలుసుకోవాలి. ఉత్తరాంధ్రలో రైతుల పాదయాత్ర ఎలాంటి స్పందన ఉంటుందో చూపిస్తామని చెప్పారు.

విశాఖ టీడీపీ కార్యాలయంలో జరిగిన ఉత్తరాంధ్ర రౌండ్ టేబుల్ సమావేశంలో తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, గౌతు శిరీష, కిమిడి నాగార్జున, ఇతర ఉత్తరాంధ్ర టిడిపి నేతలు పాల్గొన్నారు. ఉత్తరాంధ్రకు టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చ, జగన్ రెడ్డి చేసిన ద్రోహంపై చర్చ సాగింది. రాష్ట్రానికి ఏకైక రాజధాని అమరావతేనని..ఈ విషయంలో మరోమాట లేదని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

# కొట్టేసిన ఆస్తులు కాపాడుకోవడానికే వైసీపీ గర్జన

- జగన్ 3 ముక్కలాటకు వంతపాడుతూ జనాన్ని రెచ్చగొడుతున్నారు
- దశాబ్దాలుగా పదవులు అనుభవించిన వారు ఉత్తరాంధ్రకు ఏంచేశారు?
- ఉత్తరాంధ్రపై ఏ5 ధర్మాన కపట ప్రేమ
- వైసీపీ రాబందుల దెబ్బకు విలవిల్లాడుతున్న విశాఖ
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు



అమరావతి,అక్టోబరు 15 (చైతన్యరథం): మంత్రులు ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ వంటి ఉత్తరాంధ్ర మంత్రులు, వైసీపీ నేతలు తాము కొట్టేసిన భూములు, ఆస్తులు కాపాడుకునే ప్రయత్నంలో జగన్ రెడ్డి మూడు ముక్కలాటకు వంతపాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలను రెచ్చగొడుతున్నారని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... ఉత్తరాంధ్ర అభివృద్ధికి మూడు రాజధానులు ఒక్కటే మార్గమన్నట్లుగా మాట్లాడుతున్న ఎంపీ విజయ సాయిరెడ్డి, ఆపార్టీ నేతలు, మంత్రులు ఈ మూడున్నేళ్లలో విశాఖ కేంద్రంగా దోపిడీయే లక్ష్యంగా వ్యవహరించారు.మాజీ సైనికోద్యోగుల భూములు సహా,బీద సాదల భూముల్నికూడా ప్రభుత్వ అసైన్డ్ ల్యాండ్స్‌ని నకిలీ పత్రాలతో అడ్డగోలుగా స్వాహాచేశారు. జగన్మోహన్ రెడ్డి మూడుముక్కలాట మొదలెట్టినప్పటి నుంచి ఒక్క విశాఖ నగరంలోనే 40వేల కోట్ల విలువైన భూముల రిజిస్ట్రేషన్లు జరగ్గా, 72వేల ఎకరాలకుపైగా భూమి చేతులు మారింది.ఈవిధంగా చేతులు మారిన భూదందాలో విజయసాయిరెడ్డి పెద్దతలకాయగా ఉంటే, అతని బినామీలు, బంధువులు కీలక సూత్రధారులుగా ఉన్నారు. ఉత్తరాంధ్రపై ఎక్కడలేని ప్రేమఒలకబోస్తూ, సూక్తులు చెబుతున్న ధర్మాన ప్రసాదరావు వైసీపీలో ఉండి తనప్రాంతానికి ఏంఒరగబెట్టాడో చెప్పాలి. మూడున్నరేళ్లలో జగన్మోహన్‌రెడ్డి,ఉత్తరాంధ్ర ప్రాంత వైసీపీ నేతలు,మంత్రులు ఆప్రాంతానికి, ప్రజలకు ఏం ఒరగబెట్టారు? దశాబ్దాల నుంచి అధికారాన్ని అనుభవించడం తప్ప, ధర్మాన, బొత్స, తమ్మి నేని సీతారామ్ ఆ ప్రాంతాన్ని 1 శాత మైనా అభివృద్ధి చేశారా?

జగన్మోహన్ రెడ్డిపై ఉన్న సీబీఐ ఛార్జ్‌షీట్లలో ఒక దానిలో ముఖ్యమంత్రి ఒకటోముద్దాయి(ఏ1)గా ఉంటే, ధర్మాన ప్రసాదరావు 5వ ముద్దాయి (ఏ5)గా ఉన్నాడు. ఇప్పుడు పెద్ద నీతిమంతుడిలా మాట్లాడుతున్నాడు. గతంలో ఇదే ధర్మాన అసెంబ్లీలో మాట్లాడుతూ, "67 కంపెనీలకు అధిపతిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలంటున్నాడు. అలాంటి వ్యాపార ధోరణితో ఆలోచించే వ్యక్తి ప్రజలకు సేవ చేస్తాడా,తండ్రి పదవిని అడ్డంపెట్టుకుని జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని తాపత్రయపడుతున్నాడు" అన్నాడు. మాజీ సైనికోద్యోగుల భూముల్ని దిగమిం గిన ధర్మాన వాటిని కాపాడుకోవడానికే విశాఖ రాజధాని అంటున్నాడు.

## జగన్‌ని తిట్టరాని తిట్లు తిట్టిన ధర్మాన

గతంలో కాంగ్రెస్‌లో ఉన్న ధర్మాన జగన్మోహన్ రెడ్డిని తిట్టరాని తిట్లు తిట్టాడు. తరువాత తన పదవుల కోసం జగన్ పంచనచేరాడు. 2019ఎన్నికలకు ముందు అమరావతి ఎక్కడికీపోదని చెప్పిన ధర్మాన, ఇప్పుడేమో ప్రజల మధ్య విద్వేషాలకు ఆజ్యం పోస్తున్నాడు.

ధర్మాన రెవెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు 77 ఎకరాల మాజీ సైనికోద్యోగుల భూమికి ఎన్ఓసీ ఇచ్చాడు. సదరు సైనికోద్యోగులతో మాట్లాడిన ధర్మాన, ఆయన భార్య, ఆయన తమ్ముడు కృష్ణదాస్, ఆయన కొడుకు మనోహర్ నాయుడు, వారికి చెందిన కంపెనీలతో కలిసి కాజేశారు. ఆ విధంగా సైనికోద్యోగుల భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరలేపింది ధర్మాన, అతని కుటుంబమే. ధర్మాన నేతృత్వంలో జరిగిన భూదోపిడీని సిట్ విభాగం తప్పుపట్టింది.

## భూ దోపిడీలో ఐఏఎస్‌లు, సబ్ రిజిస్ట్రార్ల పాత్ర

పలువురు ఐఏఎస్‌లు, సబ్ రిజిస్ట్రార్ల పాత్ర ఉందని కూడా సిట్ తేల్చింది.ఆ విధంగా కొట్టేసిన భూములు నేటికీ నిరుపయోగంగా అలానే ఉన్నాయి. అలాంటి భూముల్ని తిరిగి తన పరం చేసుకోడానికి, మరిన్ని భూముల్ని జగన్మోహన్‌రెడ్డి అండతో కొట్టేయడానికే ధర్మాన తన నరంలేని నాలుకకు పని చెప్పి, ఉత్తరాంధ్రవాసుల మనస్సుల్లో విషబీజాలు నాటుతున్నాడు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంలో తిరుగుతున్నధర్మాన,భవిష్యత్‌లో తాను మరలా మంత్రిగా పనిచేయాలని, తన కొడుకుని ఎంపీని చేయాలని మూడు జిల్లాల్లోని వారితో మంతనాలు జరుపుతున్నాడు. ధర్మానకు నీతి, నిజాయితీ ఉంటే తనపైవచ్చిన ఆరోపణలపై, తాను చేసిన భూదోపిడీపై ఎందుకు విచారణ కోరడు? విశాఖ నగరవాసులు వైసీపీని ఆదరించడంలేదు.

జగన్మోహన్‌రెడ్డి విజయసాయిరెడ్డి, వై.వి.సుబ్బారెడ్డిని విశాఖలో నియమించాడు. వారిద్దరూ వైసీపీ వారితో, ఉత్తరాంధ్ర మంత్రులతో కలిసి ఎంత వరకు వీలైతే అంతవరకు దోచిపెడితే, తరువాత తీరు బడిగా జగన్మో హన్ రెడ్డి వెళ్లి అక్కడ తిష్టవేస్తాడు.

## వైసీపీ రాబందుల దెబ్బకు విలవిల్లాడుతున్న విశాఖ

విశాఖపట్నం ప్రాంతం వైసీపీ రాబందుల దెబ్బకు ఎలావిలవిల్లాడుతోందో అక్కడి ప్రజలని అడిగితే చెబుతారు. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు, జగన్ పంచన చేరాక తానుకొట్టేసిన భూముల్ని క్రమబద్ధీకరించుకొని అమ్ముకోవాలన్నదే ధర్మాన తాపత్రయం తప్ప, నిజంగా తన ప్రాంతంపై ప్రేమాభిమానాలు ఉండికాదు. ధర్మాన మాజీ సైనికోద్యోగుల భూములు కాజేశాడో లేదో చెప్పాలి. ఊరికే రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం, సంబంధం లేకుండా ఉపన్యాసాలు ఇవ్వడం కాదు. ఉత్తరాంధ్ర ప్రజలు ధర్మాన ప్రసాదరావుని, బొత్స సత్యనారాయణ, తమ్మినేని సీతారామ్ లను తమ ప్రాంతానికి ఏమైనా చేయమని అడిగారా? మూడు రాజధానులు కావాలని వారు మంత్రుల్ని, వైసీపీ వారిని అడిగారా?

ఉత్తరాంధ్రవాసులు ఎట్టిపరిస్థితుల్లోనూ జగన్మోహన్‌రెడ్డిని, ఆయన ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో లేరు. విశాఖ వాసులు 2019 ఎన్నికల్లోనే తమకున్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు. ఆ క్రమంలోనే అక్కడ టీడీపీ వారిని గెలిపించారని ఆనంద్ బాబు చెప్పారు.

# మతగ్రంథాలను అవమానించిన జగన్‌రెడ్డి

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 15: తన మేనిఫెస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీతతో సమానమని, అమరావతియే రాజధాని అని ప్రతిపక్షనేతగా హామీలిచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వంలోకి వచ్చాక మూడుముక్కలాట మొదలెట్టి పవిత్ర మత గ్రంధాలని అవమానించారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు.

తాను ఇచ్చిన మాటలు జగన్ మరిచిపోయినట్టు నటించవచ్చు. జనం మరిచి పోరు..గూగుల్ ఇట్టాకొడితే అట్టా కార్తీకదీపం సీరియ ల్లా వరసగా అమరావతి పై జగన్‌రెడ్డి మాట తప్పుడు - మడమ తిప్పుడు మాటలు వచ్చే స్తున్నాయి. జగన్‌రెడ్డి చెప్పే మాటలు వేరు. చేసే పనులు వేరు.

తాను విశ్వ సనీయతకి మారు పేరు అని సెల్ఫ్ డబ్బా కొట్టుకుని నాడు మద్యనిషేధం హామీఇచ్చిన జగన్.. నేడు సొం తంగా విషమద్యం అమ్ముతూ జనం ప్రాణాలపై కోట్లు దండుకుంటూ "విషపు"నీయత కోరలు చాచారని లోకేష్ దుయ్యబట్టారు.

# రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డి

- ఆ ప్రాంత రైతాంగానికి కన్నీళ్లు మిగిల్చాడు
- లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములు బంధువులకు కట్టబెట్టేయత్నం
- రూ.8వేల కోట్ల భూములు రూ.500 కోట్లకే కొట్టేసే పథక రచన
- మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప



అమరావతి, అక్టోబరు 15(చైతన్యరథం): సీమ బిడ్డనని చెప్పుకునే జగన్‌రెడ్డి, తన ప్రాంతానికే తీరని అన్యాయం చేసి, రాయలసీమ ద్రోహిగా మిగిలి పోయాడని తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శని వారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన మాటలు యధాతథంగా... జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాయలసీమ రైతాంగానికి కష్టాలు, కన్నీళ్లు, కడగండ్లే మిగిలాయి. చంద్రబాబునాయుడి హయాం లో సీమ రైతాంగానికి కలిగిన ప్రయోజనాల న్నీ జగన్ రాగానే నిలిచిపోయాయి.

జగన్‌రెడ్డికి చేతనైంది జేబులునింపుకోవడం, ప్రతి పక్షాలు, ప్రజల్ని వేధింపులకు గురిచేయడమే. అధి కారంలోకి వచ్చినప్పటి నుంచి జగన్‌రెడ్డి, ఆయన ప్రభుత్వం రాయలసీమకు తీరని అన్యాయం చేస్తోంది. కరువు ప్రాంతమైన సీమను దోచుకోవాలన్నదే తమధ్యే యమన్నట్లుగా రాష్ట్ర పాలకులు వ్యవహరిస్తున్నారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుతో గతంలో రాజశేఖర్ రెడ్డి రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కున్నారు. అక్కడ ఒక్క పరిశ్రమ కూడా పెట్టలేదు. ఒక్క ఉద్యో గం రాలేదు. భూములు కాజేయడానికే పరిశ్రమ పేరు తో రైతులను భయపెట్టి, కారుచౌకగా వాటిని కాజేశా రు. లేపాక్షి నాలెడ్జ్‌హబ్ పేరుతో సేకరించిన భూము ల్ని బ్యాంకుల్లో తనఖా పెట్టి రూ.4,530 కోట్ల వరకు రుణం కూడా తీసుకున్నారు. తన తండ్రి హయాంలో ఏర్పాటు చేయాలనుకున్న ప్రాజెక్ట్‌ని, తాను అధికారం లోకి వచ్చిన వెంటనే పూర్తిచేస్తానని జగన్‌రెడ్డి పాద యాత్రలో ప్రగల్భాలు పలికాడు. ఇప్పుడేమో లేపాక్షి నాలెడ్జ్ హబ్ కింద ఉన్న భూముల్ని కాజేయడానికి సిద్ధమయ్యాడు. జగన్‌రెడ్డి మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి బంధువులకు చెందిన హరిత ఫర్టిలైజర్స్ కంపెనీ పేరుతో భూములు కొట్టేయడానికి రెడీ అయ్యారు. దాదాపు రూ.8వేల కోట్ల విలువ చేసే భూముల్ని కేవ లం రూ.500 కోట్లకే రామాంజనేయరెడ్డి కంపెనీకి అప్పచెప్పాలని చూస్తున్నారు.

### రూ.4,530 కోట్ల రుణం తీసుకుని బ్యాంకులకు టోకరా

ఆ భూమిని బ్యాంకుల్లో తనఖా పెట్టి రూ.4,530 కోట్ల వరకు రుణం పొంది, బ్యాంకులకు టోకరా వేశా రు. బ్యాంకుల్లో దివాలా పిటిషన్ వేసి బంధువులకు కట్టబెట్టాలని జగన్ చూస్తున్నారు. ఒకే భూమిని ఇన్ని రకాలుగా చేతులు మార్చి కొట్టేయాలన్నదే అతని ఆరా టం.జగన్‌రెడ్డి ఇప్పటికైనా తనమాటకు కట్టుబడి రైతు ల నుంచి సేకరించిన భూముల్లో పరిశ్రమ ఏర్పాటు చేయాలి. లేదంటేవాటిని రైతులకు తిరిగి అప్పగించాలి.

### టీడీపీ హయాంలో అందిన ప్రయోజనాలు ఆగిపోయాయి

టీడీపీ ప్రభుత్వంలో రాయలసీమ రైతాంగానికి అందిన సాయం, పథకాలు, ప్రయోజనాలు జగన్ రా గానే నిలిచిపోయాయి. రాయలసీమతోపాటు అనంత పురం జిల్లాలో కరువుసర్వసాధారణం. అలాంటి జిల్లా లోని రైతాంగాన్ని కాపాడాలన్న సదుద్దేశంతో గతంలో చంద్రబాబు ఇన్‌పుట్ సబ్సిడీ కింద పంట నష్టపరిహా రం ఇచ్చారు. టీడీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల కాలానికి రూ.3,759 కోట్ల పరిహారం అనంతపురం రైతులకు ఇచ్చారు. జగన్‌రెడ్డి మూడున్నరేళ్లలో అనంతపురం జిల్లాలో ఎన్నడూలేని విధంగా పంట నష్టం జరిగితే, కేవలం రూ.1,038 కోట్ల పరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్నాడు. పంటల బీమా పరిహారం టీడీపీ ప్రభుత్వంలో రూ.4,700కోట్ల వరకు వస్తే, జగన్‌రెడ్డి ప్రభుత్వం రూ.1,800కోట్లు మాత్రమే ఇచ్చింది. జగ న్మోహన్‌రెడ్డికి అత్యధిక సీట్లు రాయల సీమ ప్రాంతం నుంచే వచ్చాయి. ఆ ప్రాంతంపై మాత్రం ఆయనకు చిన్నచూపే ఉంది. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా, డ్రిప్ పరికరాలు, రైతు రథం ట్రాక్టర్లు, స్ప్రింక్లర్లు, బోర్లువేయడం లాంటివన్నీ నిలిపేశాడు. జగన్ ముఖ్య మంత్రి అయ్యాక సీమ చెరువుల్లో నీళ్లున్నా, పంటలు ఎందుకు పండటంలేదో, అక్కడున్న సమస్యేమిటో ఆయన ఏనాడైనా ఆలోచించాడా? సీమ ప్రాంత రైతాంగానికి గిట్టుబాటు ధర లభించడంలేదు. పండిన పంటలు కొనేనాథుడు లేడు. పంట ఉత్పత్తులు నిల్వ చేసినా కొనడానికి ఎవరూ రావడంలేదు. వ్యవసా యంలో గిట్టుబాటు ధరలు రావడంలేదని గ్రహించే చంద్రబాబు గతంలో ఆ ప్రాంతానికి పరిశ్రమలు తీసు కురావడానికి సంకల్పించారు. ఆ క్రమంలో పెద్దఎత్తు న పారిశ్రామిక రాయితీలిచ్చారు. కియా పరిశ్రమ తీసుకొచ్చి వేలాది మందికి ఉపాధికల్పించారు. కియా పరిశ్రమలో డ్రైవర్‌కు రూ.20వేల జీతం వస్తుంటే, జగన్ రెడ్డి వాలంటీర్లకు రూ.5వేలు ఇస్తూ, గొప్పలు చెప్పుకుంటున్నాడు.

రూ.5వేలతో ఆకుటుంబాలు ఎలా బతుకుతాయి? కేవలం తనరాజకీయ పబ్బం గడుపుకోవడానికే జగన్ వాలంటీర్ వ్యవస్థను వాడుకుంటున్నాడు. కియా పరి శ్రమ వల్ల జగన్ ప్రభుత్వానికి రూ.6వేల కోట్లు పన్ను ల రూపంలో వచ్చాయి. అదీ చంద్రబాబు ఆలోచన! పరిశ్రమల పేరుతో ఏనాడూ చంద్రబాబు రైతుల నుం చి బలవంతంగా భూములు తీసుకోలేదు. రైతుల్ని ఒప్పించి, వారికి ఆమోదయోగ్యమైన పరిహారం ఇచ్చా రు. వారు సంతోషంగా భూములిచ్చారు. మూడు రాజ ధానుల్ని ఆపేవాళ్లు ఎవరైనా, వారు ద్రోహులేనని స్పీకర్ తమ్మినేని అంటున్నాడు.

### సీమ నుంచి విశాఖ వెళ్లడం ఎంత కష్టమో తెలుసా?

రాయలసీమ వాసులు విశాఖ వెళ్లాలంటే ఎంత వరకు సాధ్యమవుతుందో చెప్పాలని తమ్మినేనిని అడు గుతున్నాం. తన ప్రాంత ప్రజలు విశాఖ ప్రాంతానికి వెళ్లడం ఎంతవరకు వీలవుతుందో జగన్‌రెడ్డి ఏనాడై నా ఆలోచించాడా? ఎన్నికలకు ముందు అమరావతికి జై అన్న జగన్‌రెడ్డి, ఇప్పుడు విశాఖ రాజధాని అంటూ రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయాడని కిష్టప్ప ఆగ్ర హం వ్యక్తంచేశారు.


# అరుదైన గొప్ప వ్యక్తిత్వం గల మనిషి అబ్దుల్ కలాం

## టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు

అమరావతి, అక్టోబరు 15(చైతన్యరథం): శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగానే కాకుండా ఏపీజే అబ్దుల్ కలాం అరుదైన గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషిగా చరిత్రలో నిలిచిపోయారని తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కొనియాడారు. భావితరాలకు ఉజ్వల భవిష్యత్తు అందించాలన్న తపనతో కలాం యువతకు అనేక సందేశాలు ఇచ్చారని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన సందేశాలను స్మరించుకుందామన్నారు.

### అబ్దుల్ కలాంకు ఘననివాళి

మాజీ రాష్ట్రపతి, మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా యువ నేత నారా లోకేష్ ఘన నివాళులర్పించారు. రక్షణ పరిశోధన రంగంలో ఆయన చేసిన కృషి ఎనలేనిది. విజయాల నుంచే కాదు అపజయాల నుంచీ ఎదగడం నేర్చుకోవాలి అంటూ ఆయన ఇచ్చిన సందేశాలు నేటి యువతకు ఆదర్శమని లోకేష్ పేర్కొన్నారు.



# వాస్తవాలు చెప్పడమంటే గంటా, అరగంటా మసాజ్ కాదు

- స్టాపబుల్ షోకి వెళ్లి జగన్ రెడ్డి వాస్తవాలు చెప్పగలడా?
- వాస్తవాలంటే తండ్రికి హెలీకాప్టర్ పోటు, బాబాయ్‌కి గొడ్డలిపోటు
- విజయమ్మ, సునీతను అడిగే ప్రశ్నలకు ఆ షోలో సమాధానం చెప్పగలడా?
- అన్ స్టాపబుల్ ప్రోగ్రామ్ పై రంకెలేస్తున్న ఆంబోతు రాంబాబు
- లోకేశ్ గురించి మాట్లాడే అర్హత ఆంబోతు రాంబాబుకి లేదు
- ఎన్టీఆర్ పై శిఖండిని ప్రయోగించిన వైఎస్ఆర్
- టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు



అమరావతి, అక్టోబరు 15(చైతన్యరథం): అన్ స్టాపబుల్ ప్రోగ్రామ్‌పై ఆంబోతు రాంబాబు రంకెలేస్తున్నాడని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... రేపల్లె కాంబాబు, చచ్చీచెడి సత్తెనపల్లి నుంచి గెలిచి, మంత్రిగా మారి పిచ్చికూతలు కూస్తున్నాడు. అన్ స్టాపబుల్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న చంద్రబాబు, లోకేష్‌లని ఆడిపోసుకుంటూ, ఆంబోతులా మాట్లాడాడు. ఆ కార్యక్రమంలో చంద్రబాబు హుందాగా వ్యవహరించారు. స్వర్గీయ ఎన్.టీ.రామారావుపై జరిగిన కుట్రలు, అయనపై రాజశేఖర్‌రెడ్డి ప్రయోగించిన శిఖండి వ్యవహారం, అనాడు జరిగిన పరిణామాలను అందరికీ అర్థమయ్యేలా ఈ తరానికి స్పష్టంగా చెప్పారు. చంద్రబాబు ఆనాడు తెలుగుదేశాన్ని కాపాడకపోతే, తెలుగుజాతి అత్మగౌరవం శాశ్వతంగా పాతివేయబడేది.

ఆ వాస్తవం తెలుగుప్రజలందరికీ తెలుసు. ఒక్క ఆంబోతు బాబుకి తప్ప. అంబటి రాంబాబుకి నిజంగా ధైర్యముంటే అన్ స్టాపబుల్ షోకి జగన్‌రెడ్డిని పంపగలడా? జగన్‌రెడ్డి షోకి వెళ్లి, తన తండ్రిని రిలయన్స్ వారు చంపారని చెప్పగలడా? సొంత బాబాయ్‌ని తానే తుదముట్టించానని ఒప్పుకుంటాడా? వై.ఎస్. విజయమ్మని, వై.ఎస్.సునీతను తీసుకెళ్లి, వారు అడిగే ప్రశ్నలకు జగన్ రెడ్డి సమాధానం చెప్పగలడా? గంటకు, అరగంటకు పడకసుఖాన్ని కొనుక్కునే అంబటి బతుక్కి అన్ స్టాపబుల్ షోపై మాట్లాడటమా?

### యదిరింటి సందింటి అనే పేరు ఎవరికైనా ఉందా?

యదురింటిసందింటి అనే పేరు కడపలో ఎవరికైనా ఉందా? అసలు రాష్ట్రంలో ఎవరికైనా ఉందా? అ ఇంటి పేరు ఎలా వచ్చిందో తెలుసుకోవాలని అంబటికి ఉంటే కడపకు వెళ్లి విచారణ చేసుకోవచ్చు. ఎదురింటి సందులోని ఇంటిలో ఉండే వారు యదురింటి సందింటి వారు అయ్యారని రాజశేఖర్‌రెడ్డితో సన్నిహితంగా మెలిగిన కాంగ్రెస్ నేత తులసిరెడ్డే చెప్పారు. రెడ్డి సామాజిక వర్గం రాజారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి తమవాళ్లని చెప్పుకోవడానికే సిగ్గుపడుతున్నారు. అబద్ధాల పుత్రిక సాక్షిలో తప్పుడు ప్రచారం చేసి, రాజశేఖర్ రెడ్డి మరణాన్ని ప్రజల్లో తప్పుగా చిత్రీకరించి జగన్ అధికారంలోకి వచ్చాడు.

### ఎన్టీఆర్ పై శిఖండిని ప్రయోగించిన వైఎస్ఆర్

ముఖ్యమంత్రి కావడం ఇక తనజీవితంలో జరగదని భావించే రాజశేఖర్ రెడ్డి, స్వర్గీయ ఎన్టీఆర్ పైకి శిఖండిని ఉసిగొల్పాడు. లక్ష్మీపార్వతి అనే శిఖండిని రాజశేఖర్ రెడ్డే పంపించాడని అనాడున్న నాయకులు, తెలుగు ప్రజలందరికీ తెలుసు. శిఖండి మాయాలోపడి ఎన్టీఆర్ తమ మాట వినలేదని చంద్రబాబు వాస్తవంచెబితే అది తప్పా? ఎన్టీఆర్ వయసెంత? లక్ష్మీపార్వతి వయసెంత? అప్పటికే తనకంటే వయసులో చాలా పెద్దవాడైన వీరగంధం సుబ్బారావు అనేవ్యక్తిని లక్ష్మీపార్వతి వివాహం చేసుకోలేదా? కేవలం రాజశేఖర్ రెడ్డి చెప్పిన దానికి ఒప్పుకొని, కావాలనే ఎన్టీఆర్ ను అన్నిరకాలుగా వేధించింది. కేవలం ఆడ కూతురనే ఒకే ఒక్కకారణంతో ఎన్టీఆర్ కుటుంబసభ్యులెవరూ లక్ష్మీపార్వతి విషయంలో జోక్యంచేసుకోలేదు. రాజకీయంగా లక్ష్మీపార్వతి సమాధి కావడానికి, ఎన్టీఆర్ కుటుంబసభ్యులు తలా ఒక రాయివేస్తే సరిపోయేది. రాజశేఖర్ రెడ్డి ఎలాగైతే ఒక ఆడదాన్ని అడ్డంపెట్టుకొని తాను అనుకున్నది సాధించాలని చూశాడో, జగన్మోహన్ రెడ్డి కూడా అదే చేస్తున్నాడు.

### రాజధాని ఒక్కటే ఉంటుంది

ఏ రాష్ట్రానికైనా ఒక్కటే రాజధాని ఉంటుంది. జగన్ రెడ్డిలా ఎవరూ ఆలోచన చేయరు? తండ్రిని, బాబాయ్ ని చంపిన జగన్మోహన్ రెడ్డికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించడం లెక్కా? ప్రధానులు, రాష్ట్రపతులే చేతులెత్తే మొక్కే గొప్పవ్యక్తి అంబేద్కర్. అలాంటి వ్యక్తిని అవమానిస్తూ, ఆయన బిడ్డలైన దళితుల్ని హింసిస్తూ జగన్ రాష్ట్రాన్ని పాలిస్తున్నాడు. అబద్ధాలు, అవకాశవాదానికి పుట్టిన సాక్షి మీడియాసాయంతో, మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నాడు. ధర్మాన, బొత్స, తమ్మినేని ఉత్తరాంధ్ర గర్జన పేరుతో సిగ్గులేకుండా నోటికొచ్చినట్లు బొంకుతున్నారు? అక్కడి ప్రజల్ని రెచ్చగొట్టకపోతే, బాబాయ్ పై పడిన గొడ్డలి తమపై ఎక్కడ పడుతుందోనన్న భయంతోనే ఆ ప్రాంత మంత్రులు నోటికి పనిచెప్పారు అని మాణిక్యరావు ఆగ్రహం వ్యక్తంచేశారు.

## లోకేష్‌ను అనేంత మగాడివా అంబటి?

నారా లోకేష్ గురించి మాట్లాడే నైతిక విలువ ఆం బోతు బాబుకి లేదు. లోకేశ్ కాళ్లు కడిగి,ఆ నీళ్లు తలపై చల్లుకున్నా అంబటి పాపాలు పోవు. లోకేష్ పుట్టుకతోనే గొప్పవ్యక్తి. విశ్వవిఖ్యాత నందమూరి తార కరామారావు మనవడు. డైనమిక్ లీడర్ చంద్రబాబు కుమారుడు.అలాంటివ్యక్తి పేరెత్తే అర్హత ఈ కాంబాబు కి ఉందా? ఆంబోతులా అరవడం, ఆడవాళ్లతో మసాజ్‌లు చేయించుకోవడం తప్ప నీకేం తెలుసు అంబటి? లోకేష్‌ను విమర్శించే మగాడివా? లోకేష్ సీఎం కుర్చీకోసం తండ్రి శవాన్ని పక్కన పెట్టుకొని రాజకీయాలు చేశారా? సీఎం కుర్చీకోసం తల్లిని, చెల్లిని రోడ్డున పడేశారా? లేక సొంత బాబాయ్ పై గొడ్డలిపోటు వేసి, బాత్రూమ్‌లో బాడీని ఉంచారా అంబటి? జగన్మోహన్‌రెడ్డి ఈరోజు ముఖ్యమంత్రి అయ్యాడంటే దానికి ఉన్న అర్హతేంటి అంబటి? తండ్రిబాటలో నడిచాడా? గొప్ప చదువులు చదివా డా? తనకు అండగా నిలిచిన తన కుటుంబ సభ్యుల్ని కాపాడాడా? కేవలం తండ్రి పదవిని అడ్డుపెట్టుకొని లక్షల కోట్లు కొట్టేసి, అ డబ్బుపిచ్చితోనే తండ్రిని బలి తీసుకున్నాడు. ఆ డబ్బుతోనే సొంత బాబాయ్‌ని చంపే శాడు. తల్లిదండ్రుల్ని చంపేసిన వ్యక్తి కథంటూ అంబటి చెప్పిన కథ జగన్మోహన్ రెడ్డికే బాగా సూట్ అవుతుంది. వివేక హత్య కేసులో అప్రూవర్ గా ఉన్న దస్తగిరి ఏం చెబుతున్నాడో నీకు వినిపించడంలేదా అంబటి? అవినాశ్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, జగన్మోహన్ రెడ్డిలే వివేకానందరెడ్డిని చంపేశారంటున్న దస్తగిరి వ్యాఖ్యలకు సిగ్గుపడి, అంబటి సహా, మంత్రులంతా తమ పదవులుకు రాజీనామా చేయగలరా? వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డికి నిజమైన వారసుడిని తానేనని గతం లో వివేకానందరెడ్డి అన్నందుకే ఆయన బలయ్యాడు. జగన్మోహన్‌రెడ్డి ఉన్మాదం, క్రూరత్వం, నయవంచన గురించి సీమ ప్రజలకు బాగా తెలుసు అంబటి. రాజ శేఖర్‌రెడ్డి ధనవంతుడైతే తన ఇల్లు అమ్ముకోవ డానికి అనుమతివ్వాలని చంద్రబాబుని ఎందుకుకోరాడో చెప్పు అంబటి? రాజారెడ్డికి పుట్టుకతో గనులు ఎక్కడి నుంచి వచ్చాయి? చిత్తూరు నుంచి పారిపోయి కడపకు వచ్చి, గనుల యజమాని వద్ద కూలి పనికి చేరి, చివరకు సదరువ్యక్తినే చంపేసి అ గనుల్ని కబళించాడు.

# అది విశాఖ గర్జన కాదు... జగన్‌రెడ్డి భజన

- ప్రజల్ని బలవంతంగా తరలించినా విజయవంతం కాలేదు
- రాజధాని రైతుల పాదయాత్రంటే జగన్‌రెడ్డికి భయం
- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి, అక్టోబరు 15(చైతన్యరథం):విశాఖలో నిర్వహించింది గర్జన కాదని, జగన్‌రెడ్డి భజన అని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా.. డ్వాక్రా మహిళలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిని తరలించి వైసీపీ నిర్వహించిన జగన్‌రెడ్డి భజన అది. అమరావతి రైతుల యాత్రంటే జగన్‌రెడ్డికి భయం. ఆ యాత్రను అడ్డుకోవడానికి జగన్ చేస్తున్న తొట్టి రాజకీయాలకు అంతిమంగా ఆయనే బలవుతాడు. తమ రాజకీయాల కోసం వైసీపీ నేతలు రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారు. అమరావతే రాజధాని అని గతంలో జగన్మోహన్‌రెడ్డి ప్రకటించ లేదా? ఇప్పుడు కేబినెట్లో ఉన్న మంత్రులు, వైసీపీ నేతలు అందుకు ఒప్పుకోలేదా? జగన్‌రెడ్డి ఏదంటే దానికి తందానా అంటారా? రాష్ట్రం కోసం భూములిచ్చిన రైతులు సర్వం కోల్పోయి రోడ్లెక్కితే అవహేళన చేస్తా రా? చంద్రబాబు హయాంలో ప్రారంభమైన రాజధాని పనుల్ని ఆపేసిన జగన్‌రెడ్డి, ఆయన ప్రభుత్వం చివరకు ఉత్తరాంధ్రలో భూదోపిడీకి తెరలేపింది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఏనాడైనా విజయసాయి రెడ్డి పార్లమెంట్‌లో గర్జించాడా? ప్రత్యేకహోదా, రైల్వే జోన్, విభజన చట్టంలోని హామీల అమలు కోసం ఏనాడైనా జగన్ తన ఎంపీలతో ప్రధాని ముందు గర్జించాడా? గర్జన పేరుతో బలవంతంగా డ్వాక్రా మహిళల్ని, అంగన్ వాడీ సిబ్బందిని, వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిని తరలించి ఏంసాధించారు? బస్సులు పెట్టి, డబ్బులిచ్చి అధికారం ఉపయోగించి తీసుకొచ్చిన వారితో గర్జనను విజయవంతం చేయగలిగారా? బొత్స, ధర్మాన, తమ్మినేని ఇతర వైసీపీ నేతలు విజయసాయి దోపిడీ సామ్రాజ్యానికి కాపలా కాస్తున్నారు తప్ప, ఉత్తరాంధ్ర ప్రయోజనాలు పట్టించుకోవడం లేదు. వైసీపీ నేతలు నిర్వహించిన సభ వరుణుడి ప్రకోపంతో నీరుగారిపోయింది.

## ప్రశాంత నగరాన్ని రణరంగంగా మార్చారు

అన్నివర్గాలు, కులాలు, మతాలవారు ప్రశాంతంగా జీవించే విశాఖ నగరాన్ని రణరంగంగా మార్చారు. జగన్‌రెడ్డి, మంత్రులు మాటల్ని ఎవరూ నమ్మే స్థితిలో లేరు. హుద్ హుద్ తుఫాన్ ధాటికి దెబ్బతిన్న విశాఖను బాగుచేయడానికి చంద్రబాబు ఎంతశ్రమించారో అందరికీ బాగా తెలుసు.

ఆయన హయాంలో వేసిన భూగర్భ కేబుల్‌పనులు ఎందుకు నిలిపేశారు. టీడీపీ హయాంలో చంద్రబాబు వేసిన రోడ్లు తప్ప, ఈ మూ డేళ్లలో జగన్‌రెడ్డి ఒక్క రోడ్డైనా వేశాడా? ఒక్క ఐటీ కంపెనీ అయినా కొత్తగా తీసుకొచ్చాడా? 1000 సీట్లు న్న ట్రిపుల్ ఐటీని 500సీట్లకు పరిమితం చేసింది జగన్ కాదా? గిరిజన భూములు బలవంతగా లాక్కొని బాక్సైట్ తవ్వుకోవడం, గంజాయి పండించడం తప్ప, ఐటీడీఏలకు రూపాయి అయినా ఇచ్చారా? 2019 ఎన్నికలకు ముందు జగన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ లు ఏమయ్యాయి? ప్రత్యేకహోదాపై ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చి, యువతను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన జగన్, ఇప్పుడు ఆ ఊసు ఎత్తకుండా కులాలు, ప్రాంతాల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతున్నాడు. అధికారం ఉందన్న అహంకారంతో, తాను చేస్తున్న తొట్టి రాజకీయాలకు అంతిమంగా బలయ్యేది జగన్ రెడ్డే.

## రైతులపై వైసీపీ నేతలను ఉసిగొల్పుతున్న జగన్

వైసీపీ నేతల్ని రెచ్చగొట్టి, వారిని రైతులపైకి ఉసిగొల్పి, కోర్టు అనుమతితో సాగుతున్న పాదయాత్రను అడ్డుకోవడం జగన్‌రెడ్డి చేస్తున్న అతిపెద్ద తప్పు. పాదయాత్రకు భంగం కలిగించడానికే రోడ్ కమ్ రైలు వంతెనను మరమ్మతుల పేరుతో మూసేశాడు. ప్రజల మద్దతుతో సాగుతున్న రైతుల పాదయాత్ర కచ్చితంగా దిగ్విజయమవుతుంది. రైతులు ఎట్టిపరిస్థితుల్లో అరసవెల్లి సూర్యనారాయణ స్వామిని దర్శించుకుంటారని రవీంద్ర స్పష్టం చేశారు.

# ఉత్తరాంధ్రను ఊడ్చేసినందుకా ఈ గర్జన?

## టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిపాటి వెంకటరాజు



అమరావతి, అక్టోబరు 15 (చైతన్యరథం): నేడు విశాఖలో వైసీపీ నిర్వహించింది గర్జన కాదు.. మంత్రులు పదవులు కాపాడుకునేందుకు జగన్ రెడ్డికి చేసిన భజన అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోపాలపురం ఇన్‌చార్జ్ మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు.

మూడేళ్లలో విశాఖకు ఏం చేసారో చెప్పాలని శనివారం ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉన్న కంపెనీలు, పరిశ్రమలు కమిషన్ల కక్కుర్తితో వెళ్లగొట్టి ఉత్తరాంధ్ర యువత నోట్లో మట్టి కొట్టారని మండిపడ్డారు. వైసీపీలోని పెత్తందారుల కన్ను విశాఖ సంపదపై పడింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వైసీపీ పెద్దల పెత్తనాన్నిస్థానిక నేతలే అంగీకరించడం లేదని, ఇక ప్రజలెందుకు భరించాలని అడిగారు. వైసీపీలోని భూదోపిడి దారులంతా గర్జన పేరుతో నాటకాలాడితే నమ్మడానికి ఉత్తరాంధ్ర ప్రజలు అమాయకులనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించే లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, డేటా సెంటర్ వంటి గొప్ప పరిశ్రమలను ఈ ముఖ్యమంత్రి తరిమేసినప్పుడు వైసీపీ నేతలు ఎందుకు గర్జించలేదని అడిగారు. అప్పుడు గర్జనలు చేయకుండా ఇప్పుడు నాటకాలాడుతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలతో ఏర్పాటు చేసిన నాన్ పొలిటికల్ జేఏసీతో నాటకాలాడుతున్నారని ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్ర ప్రజల సమస్యలపై ఏ ఒక్క రోజునై ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చారా అని అడిగారు. అమరావతి రాజధానిగా అన్ని ప్రాంతాలకు సమాన దూరంలో ఉన్నట్లు తెలిపారు.

అమరావతి ఐదు కోట్ల మందిది కాబట్టే నాడు శంకుస్థాపనకు ప్రతి పల్లె నుండి మట్టిని పంపించారన్నారు. కాలేజీలు, స్కూళ్లకు సెలవులు ఇచ్చి బలవంతంగా విద్యార్థిల్ని రప్పించారంటే వైసీపీ గర్జనకు ప్రజల మద్దతు లేదని అర్థమవుతోందని పేర్కొన్నారు. మంత్రులకు ఉత్తరాంధ్రపై ప్రేమలేదని, వాళ్ల ప్రేమ, ధ్యాసంతా అక్కడి భూములపైనేనని తేల్చేశారు. స్వార్థంతో రాజధాని పేరుతో ప్రజలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ గుంట నక్కల్ని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మద్దిపాటి వెంకటరాజు హెచ్చరించారు.

## పరిటాల రవీంద్ర ట్రస్ట్ తరపున

# నేడు వరద బాధితులకు సాయం

### 700మందికి నిత్యావసర సరుకులు



అనంతపురం (చైతన్యరథం), అక్టోబర్ 15: అనం తపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచా యతీ పరిధిలోని సుందరయ్య కాలనీ, జాకీర్ కొట్టాల, దండోరా కాలనీ, బిఎన్ఆర్ కాలనీ, అదర్శ నగర్, గొడుగు ముత్యాలప్ప కాలనీల పరిధిలోని నడిమివం కకు ఆనుకొని ఉన్న సుమారు 700కుటుంబాలు ఇటీవల కురిసిన భారీవర్షాలు, నిరాశ్రయులయ్యారు. వీరికి పరిటాల రవీంద్ర మెమోరియల్ తరపున నిత్యవసర సరుకులైన బియ్యం, కందిపప్పు, పామోలిన్, గోధుమ పిండి, రసం పొడి, ఉప్పు, పచ్చిమిరప, టమోటా, వంకాయలు, ఉల్లిపాయలు లాంటి నిత్యవసర సరుకులను రేపు ఆదివారం ఉదయం 8 గంటలకు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేశారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరఫున పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్, మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది.

### దుర్గాంబ చెరువువద్ద సునీతమ్మ పూజలు



కర్ణాటక రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలవల్ల కారణంగా పూర్తిస్థాయి నీరుచేరి నిండుకుండలా ఉన్న రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం నసనకోట దుర్గాంబ సాగునీటిచెరువువద్ద మాజీమంత్రి పరిటాల సునీత, శ్రీరామ్ శనివారం పూజలు నిర్వహించారు. 25సంవత్సరాల తర్వాత ఇక్కడ చెరువు పూర్తిస్థాయిలో నిండటంతో స్థానిక పంచాయతీ సర్పంచ్, ఇతరనేతలతో కలసి చెరువు దగ్గర పసుపు, కుంకుమలు, చీర-సారె సమర్పించి గంగ పూజ చేశారు.



## మూడేళ్లలో మూడు ప్రాంతాలకు ఏం చేశారు?

- విశాఖలో గర్జన పేరుతో వ్యక్తిగత దూషణలా?
- జగన్ రెడ్డీ... మీ మోసాన్ని జనం గుర్తించారు
- మాజీ మంత్రి పరిటాల సునీత హెచ్చరిక

రాప్తాడు(చైతన్యరథం), అక్టోబర్ 15: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తీరు ఉట్టికి ఎక్కలేని వాడు స్వర్గానికెక్కినట్లుగా మాజీ మంత్రి పరిటాల సునీత ఎద్దేవాచేశారు. రాప్తాడులోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... మూడేళ్లలో ఏ ప్రాంతాన్ని అభివృద్ధి చేయని జగన్ మూడు రాజధానులంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చ గొడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో విశాఖలో వైసీపీ చేపట్టిన గర్జనలో వైసిపి నేతలు వ్యక్తిగత విమర్శలకు దిగడాన్ని తప్పుబట్టారు.అమరావతి రాజధానిపై ఎన్నికలకు ముందు మీరేం చెప్పారు. నమ్మించి మోసగించడమే మీ సిద్ధాంతమా అని ప్రశ్నించారు. అభివృద్ధి వికేంద్రీకరణే జగన్ లక్ష్యమైతే ఈ మూడేళ్ల లో ఏ ప్రాంతంలో ఏం అభివృద్ధి చేశారో సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. రాయలసీమ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య 40నెలల్లో తీవ్రమైందని... వైసిపి హయాంలో అనంతపురం జిల్లాకు ఒక్క కొత్త పరిశ్రమ తెచ్చిన దాఖలాలు లేవన్నారు. మా ప్రభుత్వ హయాంలో కియా పరిశ్రమ తీసు కొస్తే దానికి అనుబంధంగా వందల కంపెనీలు వస్తున్నాయన్నారు. అమరావతి రైతులు ఎండనక వాననక పాదయాత్ర చేస్తుంటే.. వారికి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి వరకు రాక పోకలు ఉన్నరాజమహేంద్రవరం బ్రిడ్జి మీద హఠాత్తుగా మరమ్మతుల పేరుతో నిలిపివేస్తారా అంటూ మండిపడ్డారు. అధికారపార్టీ ఎన్నికుట్రలు చేసినా ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి ఒక్కటే రాజధానిగా ఉంటుందని పరిటాల సునీత స్పష్టం చేశారు.

## పట్టభద్రుల ఎన్నికలపై అలసత్వం వద్దు!

ఓటరు జాబితాపై దృష్టిపెట్టి దొంగఓట్లకు చెక్ పెట్టండి

పట్టభద్రుల ఎన్నికల్లో విజయంతో తొలి అడుగు ◆ మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్ పిలుపు



రాప్తాడు (చైతన్యరథం), అక్టోబర్ 15: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కేడర్ అంతా అలసత్వం వీడి విస్తృతంగా జనంలోకి వెళ్లాలని ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని టిడిపి నాయకులు, కార్యకర్తలకు మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్ పిలుపునిచ్చారు. రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు 2024 ఎన్నికలకు మనం సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. వెంకటాపురం గ్రామంలో రామగిరి, కనగానపల్లి, సీకేపల్లి మండలాల నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలాల కన్వీనర్లు, మండల ప్రధాన కార్యదర్శిలు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, పోలింగ్ బూత్ ఏజెంట్స్ , ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షులు హాజరయ్యారు. పార్టీ అధికారం కోల్పోయిన తరువాత కొంత మంది నాయకులు నిస్తేజంగా ఉన్నారని.. అలాంటి వారు ఇక నుంచి యాక్టివ్ కావాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు ఎన్నో రోజులు లేవని.. మనం ఇప్పటి నుంచే సిద్ధం కావాల్సి ఉందన్నారు. ఒక్కసారి ప్రజలు వైసీపీకి ఛాన్స్ ఇచ్చి తప్పు చేశామన్న భావనలో ఉన్నారని.. ఇప్పుడు మనం వారి సమస్యల మీద దృష్టి సారించి టీడీపీ రావాల్సిన అవసరాన్ని తెలియజేయాలన్నారు. మండలాల్లో వైసీపీ చేస్తున్న అరాచకాలను, నియంతృత్వా న్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనన్నారు. కార్యకర్తలకు ఏకష్టం వచ్చిన అండగా ఉంటామనే భరోసా ఇవ్వాలని అన్నారు.అలాగే బూత్‌ల వారికి ఏజెంట్లను నియమించుకుని ఓటరు జాబితా మీద నిఘా ఉంచాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఈఎన్నికల్లో మన పార్టీ అభ్యర్థి రామగోపాల్‌రెడ్డి విజయానికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో డిగ్రీ పూర్తి చేసిన ప్రతి యువకుని చేత ఓటరు నమోదు చేయించాలని సూచించారు. ఈఎన్నికల ద్వారా 2024 లో మన విజయానికి శుభారంభాన్ని ఇవ్వాలని పరిటాల సునీత,శ్రీరామ్ సూచించారు.

# అమరావతి పాదయాత్రకు గోదావరిలో అపూర్వ స్వాగతం

## నేడు విరామం... రేపు గామన్ బ్రిడ్జి మీదుగా యాత్ర

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - రాజమండ్రి)

అమరావతి రైతుల మహాపాదయాత్ర 34వ రోజున కొవ్వూరు నియోజకవర్గంలో విజయవంతంగా ముందుకు సాగింది. మహాపాదయాత్ర చాగల్లు మండలం యస్.ముప్పవరం నుంచి కొవ్వూరు వరకు రైతులుపాదయాత్ర చేశారు. దారిపొడవునా మహిళలు, వృద్ధులు, రైతులు, చిన్నపిల్లలు సైతం అమరావతి రైతులకు ఎదురేగి అపూర్వ స్వాగతం పలికారు. పాదయాత్ర చాగల్లు చేరుకున్న సమయంలో వైసిపి పేటిఎం బ్యాచ్ నల్ల బెలూన్లతో నిల్చొని నిరసన తెలిపారు. ఇదిలావుండగా అమరావతి ఐకాస నేతలకు పోలీసుల నోటీసులు జారీచేశారు. కొవ్వూరు నుంచి సాగే పాదయాత్ర రూట్మ్యా ప్ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. గోదావరి మీదుగా పాదయాత్ర ఎలా సాగనుందో తెలపాలని అన్నారు. పాదయాత్ర సాగే మార్గంలో హెూంమంత్రి సమావేశం ఉందని తెలిపారు. పోలీసుల నోటీసులను తీసుకునేందుకు ఐకాస ప్రతినిధులు తిరస్కరించారు. రాజమండ్రి బ్రిడ్జిపై రాకపోకలపై నిషేధంపై ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజమండ్రి బ్రిడ్జి రిపేర్ చేస్తున్నట్లు నటిస్తున్నారు... రెండు రోజుల్లో బ్రిడ్జి రిపేర్ పూర్తి చేస్తే నా రెండు చెవులు కోసిస్తా... జగన్ తలకిందులుగా తపస్సు చేసినా 3 రాజధానులు కావని అన్నారు.

### నేడు విరామం

అమరావతి రైతుల మహా పాదయాత్రకు ఆదివారం విరామం ప్రకటించారు. సోమవారం కొవ్వూరు నుంచి ప్రారంభమై గామన్ బ్రిడ్జి మీదుగా కాతేరు వరకు పాదయాత్ర సాగుతుంది. కొవ్వూరు టౌన్ లో నుండి గామన్ వంతెన (గోదావరి 4 వ వంతెన) మీదగా కాతేరు బైపాస్ వరకు సాగి భోజన విరామం తీసుకుంటారు. అక్కడ నుంచి రాజమండ్రి మల్లయపేటకు చేరుకుంటారు.

### పెయిడ్ ఆర్టిస్టులతో ఆందోళనలు చేయిస్తున్నారు!

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో మంత్రులు తమ ప్రాబల్యం కోసం పెయిడ్ ఆర్టిస్టులతో ఆందోళనలు చేయిస్తున్నారని అమరావతి జెఎసి కన్వీనర్ శివారెడ్డి ఆరోపించారు. వైసీపీ ప్లకార్డులు మునిసిపల్ ఆఫీసుల్లోనే తయారు చేస్తున్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఎన్ని రోజులు ఉంచుతారని ప్రజలు ప్రశ్నించబోతున్నారు.రాజమండ్రి రోడ్ కం రైల్ బ్రిడ్జిని అకస్మాత్తుగా మూసేసారు.ఐఏయస్ అధికారులను తన దారిలో తెచ్చుకుని పనిచేయించుకుంటున్నారని అన్నారు.




### అమరావతిలో ఆగిన మరో రైతు గుండె

అమరావతి : న్యాయం కోసం అమరావతి రైతులు పాదయాత్ర చేస్తున్న నేపథ్యంలో మరో రాజధాని రైతు గుండె ఆగిపోయింది. ఐనవోలు గ్రామానికి చెందిన మహిళా రైతు ఎర్రగోపు శేషమ్మ(62) గుండెపోటుతో మృతి చెందారు. ఆమె అర ఎకరం భూమిని రాజధాని అమరావతి నిర్మాణం కోసం ఇచ్చారు. ఇటీవల ఆమె రాజధాని రైతుల పాదయాత్రలో కొంతదూరం పాల్గొని ఇంటికి వచ్చిన కొద్దిరోజులకే ఈ సంఘటన చోటుచేసుకుంది.

### ఆయన ధర్మాన కాదు... అధర్మ!

జెఎసి కోకన్వీనర్ గద్దే తిరుపతిరావు మాట్లాడుతూ... మంత్రి ధర్మాన ప్రసాదరావు పేరు అధర్మ ప్రసాదరావు అని పెట్టుకోవాలని అన్నారు. 2004లో మంత్రిగా ఎన్ని వేల ఎకరాలు కబ్జా చేసారో అందరికీ తెలుసు. మీ భూ కబ్జాల మీద సిట్ వేసిన సంగతి ఉత్తరాంధ్ర ప్రజలందరికీ తెలుసునన్నారు. కరణం ధర్మశ్రీ ఆయన ఒక ఉపాధ్యాయుడు.. ఆయన సంస్కార హీనంగా మాట్లాడుతున్నాడని అన్నారు. పాదయాత్రలో మాపై దాడి చేయించడానికి విజయవాడ నుంచి రౌడీలను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులు పట్టుకోవడానికి, మైక్ లు పెట్టుకోవడానికి మీకు ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు.







జాతీయం
NATIONAL NEWS

# కశ్మీరీ పండిట్ హత్య
## ఉగ్రవాదుల ఘాతుకం



శ్రీనగర్, అక్టోబరు 15: దక్షిణ కాశ్మీర్‌లోని షోపి యాన్ జిల్లా చౌద రి గుండ్ ప్రాంతంలో శనివారం ఉదయం ఓ కశ్మీరీ పండిట్‌ను ఉగ్ర వాదులు హత్య చేశారు. కశ్మీరీ పం డిట్ ఇంటిముందు నిలబడి ఉండ గా ఉగ్రవాదులు విచక్షణారహితం గా కాల్పులు జరిపి పారిపోయారు. తీవ్ర రక్తగాయాలతో పడిపోయిన పండిట్‌ను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. పండిట్ చికిత్స పొం దుతూ ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని పురాణ్ కృషన్ భట్‌గా పోలీసులు గుర్తిం చారు. ఈ హత్యకు కాశ్మీర్ ఫ్రీడమ్ ఫైటర్ (కెఎఫ్ఎఫ్) అనే ఉగ్రవాద సంస్థ బాధ్యత వహించిందని సెంట్రల్ కశ్మీర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుజిత్ కుమార్ తెలిపారు. మోటార్‌సైకిల్‌పై వచ్చిన ఇద్దరు ఉగ్రవాదులు పూరన్ క్రిషన్ భట్‌పై కాల్పులు జరి పారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

పండిట్‌ను హత్య చేసిన ఏరియాతో పాటు సమీప ప్రాంతాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ కొనసాగిస్తు న్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదుల ఆచూకీ కోసం ఉధృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, పురాన్ భట్ హత్యకు నిరసనగా జమ్మూ పూంచ్ హైవేపై కాశ్మీరీ పండిట్ ఉద్యోగులు రాస్తారోకో చేశారు.

# ప్రొఫెసర్ సాయిబాబా విడుదలను నిలిపివేసిన సుప్రీంకోర్టు

### బాంబే హైకోర్టు తీర్పుఇచ్చిన 24 గంటల్లోనే స్టే



న్యూఢిల్లీ, అక్టోబరు 15: ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సాయిబాబాను నిర్దోషిగా బాంబే హైకోర్టు తీర్పు ఇచ్చి 24 గంటలు గడవకముందే సుప్రీం కోర్టు ఆ తీర్పుపై స్టే విధించింది. సాయిబాబాతోపాటు మరో నలుగురిని విడుదల చేయాలన్న హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టు నిలిపివేసింది. సాయిబాబాను నిర్దోషిగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి. దీనిని సుప్రీంకోర్టు శనివారం ప్రత్యేకంగా విచారించింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ప్రకారం సాయిబాబాను విచారించడానికి ముందుగా అనుమతి పొందలేదనే కారణాన్ని చూపి, సాయిబాబాను హైకోర్టు నిర్దోషిగా ప్రకటించడం సమంజసం కాదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టులో వాదించారు. కేసులోని యథార్థాలను పరిశీలించ కుండా, కేవలం సాంకేతిక అంశాల ఆధారంగానే హైకోర్టు తీర్పు చెప్పిందన్నారు. యూఏపీఏ చట్టం ప్రకారం అనుమతి పొందకపోవడంపై సాయిబాబా ట్రయల్ కోర్టులో కానీ, ఇతర కోర్టుల్లో కానీ సవాల్ చేయలేదన్నారు. సాయిబాబాను కస్టడీలోకి తీసుకున్న తర్వాత ఆయన బెయిలు కోసం దరఖాస్తు చేశారని, అయితే ఆయనకు బెయిలు మంజూరు చేసేందుకు కోర్టు తిరస్కరించిందని చెప్పారు. తదుపరి విచారణ కోసం నోటీసులు జారీ చేస్తామని జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం తెలిపింది. బాంబే హైకోర్టు తీర్పును నిలిపివేస్తూ ఆదేశాలిచ్చింది.

మావోలతో లింకు ఉన్న కేసులో ఆయన్ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే శుక్రవారం ముంబై హైకోర్టుకు చెందిన నాగపూర్ బెంచ్ ఆ కేసులో ప్రొఫెసర్ సాయిబాబను నిర్దోషిగా తేల్చింది. తక్షణమే ఆయన్ను జైలు నుంచి విడుదల చేయాలని ఆదేశించింది. జస్టిస్ రోహిత్ డియో, అనిల్ పన్సరేలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. 2017లో ట్రయల్ కోర్టు సాయిబాబాను దోషిగా తేల్చి యావజ్జీవశిక్షను ఖరారు చేసింది. ఆ తీర్పును ప్రొఫె సర్ సాయిబాబ సవాల్ చేశారు. ప్రస్తుతం శరీరం క్షీణించడం వల్ల అతను వీల్‌చైర్‌పై ఉంటున్నారు. నాగపూర్‌లోని సెంట్రల్ జైలులో అతను శిక్షను అనుభవిస్తున్నారు. ఇదే కేసుతో లింకు ఉన్న మరో అయిదుగురిని కూడా నిర్దోషులుగా ప్రకటించారు. ఓ వ్యక్తి మాత్రం కేసు విచారణ సమయంలో ప్రాణాలు కోల్పోయారు. ఒకవేళ వీళ్లంతా మరో కేసులో లేకుంటే వాళ్లను వెంటనే విడుదల చేయాలని బెంచ్ ఆదేశించింది. అయితే, వారి విడుదలపై కూడా సుప్రీం కోర్టు స్టే విధించింది.



ముగ్గుర్ని పెళ్లి చేసుకున్నా గౌరవిస్తాం..

# హిందువులు అలా కాదు

- యూపీ ఎంఐఎం నేత వివాదాస్పద వ్యాఖ్యలు
- షౌకత్ అలీపై కేసు నమోదు

లక్నో,అక్టోబరు 15: మహిళలను గౌరవించే విషయమై ఏఐఎంఐఎం ఉత్తరప్రదేశ్ అధ్యక్షుడు షౌకత్ అలీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తాము రెండు, మూడు పెళ్లిళ్లు చేసుకుంటామని అంటారు. అవును తాము రెండు పెళ్లిళ్లు చేసు కున్నా ఇద్దరు భార్యలకు గౌరవంగా చూస్తామని చెప్పారు. కానీ, మీరు(హిందువులు) ఒకరినే వివాహం చేసుకుని, మరో ముగ్గురు ఉంపుడు గత్తెలను ఉంచుకుంటారని, భార్యకు గానీ, ఉంపుడుగత్తెలకు గానీ గౌరవం ఇవ్వరని షౌకత్ అలీ అన్నారు. షౌకత్ అలీ చేసిన వివాద స్పద వ్యాఖ్యలపై అర్చిత్ అగర్వాల్ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో అయనపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ చక్రేష్ మిశ్రా తెలిపారు.

కాగా, హిజాబ్ నిషేధంపై సుప్రీంకోర్టు నిర్ణ యం పట్ల ఆయన స్పందించారు. దేశంలో ఎవ రు ఏం ధరించాలన్నది హిందుత్వం నిర్ణయించ దని, రాజ్యాంగం నిర్దేశిస్తుందని స్పష్టం చేశారు. ఇలాంటి అంశాలను లేవనెత్తి ప్రజల మధ్య విభ జనను తీసుకువచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోం దని ఆరోపించారు. మదర్సాలు, మూక దాడు లు, వక్ఫ్, హిజాబ్ వంటి అంశాలతో బీజేపీ ముస్లింలను టార్గెట్ చేస్తోందని మండిపడ్డారు. కాషాయ పార్టీ బలహీనపడిన సందర్భాల్లో బీజేపీ నేతలు ముస్లింలకు సంబంధించిన అంశాలను లేవనెత్తడం పరిపాటైందన్నారు.




# అభివృద్ధి చేయలేకే జగన్‌రెడ్డి మూడు రాజధానుల నాటకం




- అమరావతి రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే
- ఎన్‌ఆర్ఐ టిడిపి ఖతార్ శాఖ అధ్యక్షుడు గొట్టిపాటి వెంకటరమణయ్య

ఖతార్(చైతన్యరథం), అక్టోబర్ 15: ఎపిలో మూడున్నరేళ్లుగా కనీస అభివృద్ధి చేయలేని అసమర్థ వైసిపి ప్రభుత్వం మూడు రాజధానులంటూ సరికొత్త డ్రామాకు తెరలేపిందని ఎన్‌ఆర్ఐ టిడిపి ఖతార్ విభాగం అధ్యక్షుడు గొట్టిపాటి వెంకటరమణయ్య దుయ్యబట్టారు. ఎన్‌ఆర్ఐ టిడిపి గల్ఫ్ కౌన్సిల్‌లో అంతర్భాగమైన ఖతార్‌శాఖ నూతన కార్యవర్గ సమావేశంలో దోహాలో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో తాజాగా నెలకొన్న పరిణామాలపై చర్చించింది. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడుతూ...అమరావతి రైతుల పాదయాత్ర పట్ల ప్రభుత్వ వైఖరి బాధాకరమని, వృద్ధులు, మహిళల పట్ల కనీస మానవత్వం లేకుండా వ్యవహరిస్తన్న తీరు శోచనీయ మన్నారు. అమరావతి రైతుల న్యాయమైన ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. న్యాయం కోసం అమరావతి నుంచి అరసవల్లి వరకు నిర్వహిస్తున్న మహా పాదయాత్రకు సంఘీభావం తెలియజేస్తూ వారికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. పార్టీ క్రియాశీలక సభ్యత్వం పెంచడానికి ప్రతి సభ్యుడు కృషిచేయాలని, తన వంతు బాధ్యతగా నూతన సభ్యత్వాలను పెంచేలా చొరవచూపాలన్నారు. 2024లో ఎపిలో పార్టీని అధికారంలోకి తీసుకొని రావడానికి తమవంతు అందించాల్సిన సహాయ, సహకారాలపై చర్చించారు. ప్రతి కార్యకర్త పార్టీ సూచనలను పాటిస్తూ ముందుకు సాగాలని, ఈ ప్రభుత్వ దుర్మా ర్గాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వైసిపి దాడుల్లో గాయపడిన తెలుగుదేశం కార్యకర్తలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. యువతకు ఉపాధి కోసం అవసరమైన శిక్షణ అందించేందుకు పార్టీ ఎన్నారై సర్వీసెస్ సెల్‌ను ఏర్పాటు చేయనున్నామని, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని గొట్టిపాటి వెంకట రమణయ్య కోరారు. ఈ కార్యక్రమానికి విజయ్ భాస్కర్ దండా వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఎపిలో అన్న కాంటీన్లకు తెలుగుదేశం-ఖతార్ సభ్యులు అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. ఖతార్ నూతన కార్యవర్గాన్ని నియమించిన పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, వేమూరి రవికుమార్, ఎన్‌ఆర్ఐ టిడిపి పొలిటికల్ ఇన్‌చార్జి బుచ్చిరాంప్రసాద్, ఎన్‌ఆర్ఐ గల్ఫ్ కమిటీ అధ్యక్షుడు రావి రాధాకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమా వేశంలో ఖతార్ కమిటీ సభ్యులు శాంతయ్య ఎలమంచిలి, వెంకప్ప భాగవతుల, రవి పొనుగుమాటి, విక్రమ్ సుఖవాసి, రమేష్ దాసరి, సంతోష్ సింగ రాజు, మునిస్వామి నాయుడు, అనిల్ మలసాని, రవీంద్ర మొగులూరి, లక్ష్మి ప్రసాద్ బొల్లినేని, శేష సాయిరావు, నాగభూషణం నర్రా, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



## రష్యన్ మిలిటరీ సైట్ వద్ద కాల్పులు: 11మంది మృతి

మాస్కో: ఉక్రెయిన్ సరిహద్దులోని బెల్గోరోడ్ ప్రాంతంలో రష్యా సైనిక శిక్షణా మైదానంలో ఉగ్ర దాడిలో కనీసం 11 మంది మరణించగా, 15 మంది గాయపడ్డారు. రష్యా రక్షణ మంత్రిత్వ శాఖను ఉటంకిస్తూ రష్యా వార్తా సంస్థలు శనివారం ఈ విషయాన్ని తెలిపాయి. మాజీ సోవియట్ రాష్ట్రానికి చెందిన ఇద్దరుపౌరులు శిక్షణ సమయంలో కాల్పులు అకస్మాత్తుగా కాల్పులు జరిపారు. ఇద్దరూ ప్రతీకార కాల్పుల్లో మరణించారని మంత్రిత్వశాఖ తెలిపింది. అక్టోబర్ 15న, బెల్గోరోడ్ ప్రాంతంలోని పశ్చిమ సైనిక జిల్లా శిక్షణా పరిధిలో ఇద్దరు పౌరులు తీవ్రవాద చర్యకు పాల్పడ్డారు. ఉక్రెయిన్‌లో ప్రత్యేకసైనిక ఆపరేషన్ కోసం వాలంటీర్లకు శిక్షణ ఇస్తున్న సమయంలో ఈ దాడి జరిగిందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

# ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాల సాయం!



వాషింగ్టన్: కీవ్‌పై రష్యా క్షిపణి దాడుల నేపథ్యంలో నాటో దేశాలు శుక్రవారం సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు ఆయుధాలు, గగనతల రక్షణ వ్యవస్థలు (ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్) అందించాలని ఐరోపా సహా పలు దేశాల రక్షణ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే అమెరికా తాజా సైనిక సాయాన్ని ప్రకటించింది. అయితే ఈ ప్యాకేజీలో ప్రధానంగా కొత్త అయుధాలేవీ లేవని అధికారులు తెలిపారు. గతంలో పంపిన ఆయుధాలే మళ్లీ పంపించనుంది. వీటితో పాటు ఉక్రెయిన్ ఆయుధ వ్యవస్థలకు అవసరమైన మందుగుండును పెద్ద మొత్తంలో పంపించనున్నట్లు అధికారులు తెలిపారు. క్రెమ్లిన్ సేనల క్షిపణి దాడులు మళ్లీ పెరుగుతుండటంతో ఉక్రెయిన్‌కు సాయం అందించేందుకు పశ్చిమ దేశాలు మళ్లీ ముందుకొచ్చాయి. ఇప్పటికే పలు దేశాలు కీవ్‌కు సాయం ప్రకటించగా.. తాజాగా అగ్రరాజ్యం అమెరికా కూడా మరోసారి భారీ మొత్తంలో ఆయుధాలను పంపించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఉక్రెయిన్‌కు 725 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధ ప్యాకేజీ, ఇతర సైనిక సాయాన్ని ప్రకటించింది. పశ్చిమ దేశాల సాయంపై పుతిన్ హెచ్చరికలు చేస్తోన్న వేళ.. యూఎస్ ఈ సాయం ప్రకటించడం గమనార్హం. కొత్త ప్యాకేజీలో హై మొబిలిటీ ఆర్టిలెరీ రాకెట్ సిస్టమ్స్ (హెచ్ఐఎంఏఆర్ఎస్) ఉంది. ఉక్రెయిన్ రష్యాను ఎదుర్కోవడంలో ఇది కీలకంగా పనిచేస్తోంది.

ఇప్పటికే అమెరికా 20 హెచ్ఐఎంఏఆర్ఎస్ వ్యవస్థలను ఉక్రెయిన్‌కు అందించగా.. రానున్న రోజుల్లో మరో 18 వ్యవస్థలను ఇవ్వనుంది. ఉక్రెయిన్‌కు అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను సరఫరా చేస్తామని ఇటీవల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి ఫోన్‌లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరిలో యుద్ధం మొదలైన నాటి నుంచి ఇప్పటివరకు అమెరికా.. ఉక్రె యిన్‌కు 17.5 బిలియన్ డాలర్ల ఆయుధ సాయాన్ని ప్రకటించింది.



### ఎన్టీఆర్ వైద్య విశ్వావిద్యాలయం పేరును

## కుట్రపూరితంగా తొలగించడం అన్యాయం

తిరుపతి (చైతన్యరథం), అక్టోబర్ 15: తిరుపతి టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వైద్య విశ్వావిద్యాలయం పేరును కుట్ర పూరి తంగా తొలగించడం అన్యాయమని తిరుపతి టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మపేర్కొన్నారు.

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడు ఆదేశాల మేరకు తిరుపతిలో ఎన్టీఆర్ వైద్య విశ్వావిద్యాలయం పేరును కుట్రపూరి తంగా తొలగిం చడాన్ని వ్యతిరేకిస్తూ రిలే నిరాహార దీక్ష కొనసా గుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సుగుణమ్మ తోపాటు పలువురు టీడీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ పేరును హెల్త్ యూనివర్సిటీకు కొనసా గించాలి ఆదోని తెలుగుదేశంపార్టీ ఇంఛార్జి కే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో భూపాల్ చౌదరి అధ్వ ర్యంలో స్థానిక ఎన్టీఆర్ కూడలి నందు ఆదోని తెలుగు దేశం పార్టీ సీనియర్నాయకులుఅనుబంధ సంఘాలు నాయ కులు కార్యకర్తలు పెద్దఎత్తున దీక్షకు పూనుకు న్నారు.

ఈ దీక్ష కార్యక్రమంలో బాగంగా తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామా రావు అంతటి గణచరిత కలిగిన వ్యక్తి పేరును తొల గిస్తూ ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిరంకుశ వైఖరికు నిరసనగ రెండోరోజుకి చేరుకున్న దీక్ష.

## సత్యాగ్రహ దీక్షకు కాగిత కృష్ణప్రసాద్ సంఘిభావం



పెడన(చైతన్యరథం), అక్టోబర్ 15: పెడన నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్ అవనిగడ్డ టీడీపీ ఇంఛార్జి మండలి బుద్ధప్రసాద్ కొడురూ మండల రైతుల సమస్యలపై ఈ వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తున్న సంధర్భంగా సత్యా గ్రహ దీక్ష చేస్తున్నారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణ ప్రసాద్ తన సంఘీభావం తెలిపేందుకు అవనిగడ్డ బుద్ధప్రసాద్ ఇంటికివెళ్లి సంఘీభావం తెలిపారు.

### విశాఖలో వైసీపీ నిర్వహించింది గర్జన కాదు..

## మంత్రులు పదవులు కాపాడుకునేందుకు భజన

**దెందలూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



దెందలూరు(చైతన్యరథం), అక్టోబర్ 15: ప్రభాకర్ బాదుడే బాదుడు కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్. విశాఖలో వైసీపీ నిర్వహించింది గర్జన కాదు.. మంత్రులు తమ పదవులు కాపాడుకునేందుకు చేసిన భజన అని దెందలూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం కొండరాయుడుపాలెం లో (దెందులూరు వైసీపీ ఎమ్మెల్యే సొంత ఊరు ) చింతమనేని ప్రభాకర్ బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెదవేగి మండలం పార్టీ అధ్యక్షులు బొప్పన సుధాకర్ ఇతర నాయకులు కార్యకర్తలు, భారీగా అభిమానులు పాల్గొన్నారు .

## జగన్ రెడ్డి తాత దిగివచ్చినా మూడు రాజధానులు చేయడం కుదరదు

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్**

జగన్ రెడ్డి తాత దిగివచ్చినా మూడు రాజధానులు చేయడం కుదరదని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ పేర్కొన్నారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వైసిపి అధికారంలో ఉండి కూడా విశాఖ గర్జన అంటూ ఎవరి మీద గర్జిస్తోందని ప్రశ్నించారు. ఇదే విశాఖ గర్జన ఉత్తరాంధ్ర సమస్యలపైన చేసి ఉంటే ప్రతిపక్ష పార్టీలు కూడా మద్దతు ఇచ్చేవి. ఏపీకి మూడు రాజధానులు చేయడం జగన్రెడ్డి తాత దిగివచ్చినా వారి తరం కూడా కాదు. గౌరవ హైకోర్టు సుప్రీం కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా విశాఖ గర్జన చేస్తున్నారా?దేశ ప్రధాని మోడీ అమరావతి రాజధానిగా శంకుస్థాపన చేసిన మోడీ మరియు కేంద్ర ప్రభుత్వం పై గర్జన చేస్తున్నారా?మూడు రాజధానులు ఎవరు చేయాలని విశాఖ గర్జన చేస్తున్నారో స్పష్టత ఉందా? కర్నూలులో కోర్టు భవనాలను పెట్టి న్యాయ రాజధాని అంటే సరిపోతుందా? విశాఖలో 4బిల్డింగులు కట్టి సచివాల యం పరిపాలన రాజధాని అంటే సరి పోతుందా? మరి మీరన్నట్లు శాసన రాజధాని అమరావతి, రైతుల



సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తారో స్పష్టత ఉందా?అసలు విభజన చట్టంలో విశాఖకు రావలసిన విశాఖ మెట్రో, రైల్వే జోన్ ఎలా తీసుకు వస్తారో అసలు ఒక ప్రణాళిక ఉందా?ఉత్తరాంధ్రలో మూడు కుటుంబాల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని భూముల్ని దోచుకుంటున్నా మీరు నోరు విప్పి మాట్లా డరా? అందులో మీ వాటా ఎంత? విశాఖ రాజధాని అంటూ ప్రజలను ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారు.

అసలు రాజధాని అంటే వైసీపీకి ఉన్న ప్రణాళికపై బ్లూ ప్రింట్ ఉందా?బుర్రలేని వైసిపి నాయకులు పీకే డైరెక్షన్లో ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి మరల అధికారంలోకి రావాలి అనుకుంటే అది కలగానే మిగిలిపోతుంది. మూడు సంవత్సరాలలో రాష్ట్రానికి రోడ్లు కూడా వేయ లేనివాడు మూడు రాజధానులు కడతాడా? అమరావతి అన్ని రాజకీయ పార్టీల ఏకాభిప్రాయంతోనే చంద్రబాబునాయుడు గారు అమరావతిని రాజధానిగా ప్రకటించారు. మూడు రాజధానులుపై అన్నీ రాజకీయ పార్టీలతో ఏకాభిప్రాయం సాధించి ప్రకటన చేయించే దమ్ము జగన్ రెడ్డికి ఉందా?. రాష్ట్రంలో మంత్రులు రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రజల మధ్య ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి విఘాతం కలిగిస్తున్నారు. గౌరవ హైకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా అమరావతి రైతుల పాదయాత్రను అడ్డుకుంటామని ప్రకటనలు చేస్తున్న మంత్రులను తక్షణమే గవర్నర్ బర్తరఫ్ చేయాలని కుదరదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ తెలిపారు.

# వైసీపీ కబ్జా దారులనుండి ఆంధ్రప్రదేశ్ ను ప్రజలే కాపాడాలి

### కాకినాడ జిల్లా టీడీపి అధ్యక్షులు జ్యోతుల నవీన్




కాకినాడ(చైతన్యరథం), అక్టోబర్ 15: విఫలమైన అన్ని మోడళ్లను పరీక్షించడానికి వైసీపీ మనల్ని ల్యాబ్ ఎలుకలుగా ఎందుకు ఉపయోగించాలనుకుంటుంది? వికేంద్రీకరణ పేరిట, జగన్మోసం రెడ్డి ఇప్పటివరకు చేసిందంటూ ఏమైనా ఉంటే అది జిల్లాలను విభజించి వాటికి పేర్లు మార్చడం మాత్రమే. జగన్‌రెడ్డికి తెలిసింది. ఈ వింత సంస్కరణలు రాష్ట్రంలో ప్రతి ఒక్కరి జీవితాన్ని దుర్భరంగా మార్చేశాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రజల్లో గందరగోళం తప్ప మరేమీ లేదు. వికేంద్రీకరణ పటిష్టమైన, క్రియాత్మకమైన పంచాయతీల ద్వారా అందించే పాలనా వ్యవస్థలో ఉంటుంది అంతే కానీ 3 లేదా 30 రాజధానులలో కాదు. ఈ ప్రభుత్వం సర్పంచ్లను రోడ్డున పడేసివారి ఖాతాల నుండి మళ్లించిన డబ్బును తిరిగి ఇవ్వాలని,అలాగే 15th ఫైనాన్స్ కమిషన్ ద్వారా అందించాల్సిన మొత్తాన్ని తమ ఖాతాలో వెయ్యాలని రోడ్డు ఎక్కాల్సిన దుస్థితికి దిగజార్చింది. ఇప్పుడు కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్టు వీళ్ళకి నిండా మునిగిన దక్షిణాఫ్రికా యొక్క 3 రాజధానుల నమూనా ఒకటి దొరికింది. పిచ్చోడి చేతిలో రాయిలా తయారైంది మన రాష్ట్ర అభివృద్ధి. టీడిపి పదవీకాలంలో అన్ని ప్రాంతాలలో సమానమైన అభివృద్ధి చేశాము. అది వికేంద్రీకరణ అంటే ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి మరియు అన్ని ప్రాంతాలలో యువతకు అవకాశాలను అందించడా నికి మాకు 3 రాజధానులు అవసరం లేదు, రోడ్లు, నదుల అను సంధానానికి మరియు నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించడానికి, రాష్ట్ర ప్రజలకు మెరుగైన జీవన పరిస్థితులను అందించడానికి, ZNBF ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి, రాష్ట్రంలో ఫిన్ టెక్ మరియు డిజిటల్ విప్లవాలను ప్రారంభించడానికి, మెరుగైన విద్యా అవకాశాలను అందించడానికి కూడా ఎన్నడూ మా ప్రభుత్వానికి 3 రాజధానుల అవసరం పడలేదు. అభివృద్ధి మాత్రమే మా లక్ష్యం. వైసిపి ప్రభుత్వం గత 3 సంవత్సరాలలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పేర్లు మార్చడం తప్ప చేసింది ఏమి లేదు? రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసే కొత్త ప్రాజెక్టులకు ప్రభుత్వం ఎందుకు ఒక ఇటుకను కూడా వేయలేదు ?

# పెద్దాపురం మండల కమిటీ సమావేశం



పెద్దాపురం(చైతన్యరథం), అక్టోబర్ 15: పెద్దాపురం మండల కమిటీ సమావేశం పెద్దాపురం మండలపార్టీ అధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి) అధ్యక్షతన నిర్వహించబడినది. ఈ సమావేశం నందు ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అదేవిధంగా పార్టీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని సూచించారు. అమరావతి రైతుల పాదయాత్ర పెద్దాపురం నియోజకవర్గం ప్రవేశించిన దగ్గర నుండి వారికి కావాల్సిన ఏర్పాట్లు గురించి సవివరంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాయలసీమ ప్రజలు ఆలోచన చేయాలి అమరావతికి మద్దతు పలకాలి

### టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్

రాయలసీమ(చైతన్యరథం), అక్టోబర్ 15: అమరావతి రాజధాని రాష్ట్రానికి కేంద్ర బిందువుగా అన్నిజిల్లాలకు సమాన దూరం కలిగి టీడీపీ ప్రభుత్వం చివరి 18 నెలలు తోనే దాదాపు 10000 కోట్లు పదివేల కోట్లు ఖర్చు ఖర్చు చేసిందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ తెలిపారు. ఈ సందర్భముగా మన్సూర్ అక్బర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం 175 మంది %మీరా% లతో అసెంబ్లీలో, పార్లమెంట్లో ఆమోదం పొంది ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజధానిగా అమరావతి ఏర్పడిందన్నారు. 29881 మంది సన్న చిన్నకారు రైతులు స్వచ్ఛందంగా ల్యాండ్ పూలింగ్లో యిచ్చారన్నారు.

ఇది అమరావతి రైతుల చరిత్ర త్యాగం అని తెలిపారు. ప్రస్తుతం రైతులు న్యాయం కోసం పాదయాత్ర చేస్తున్నారని వారికి అండగా ప్రజలు మద్దతుపలకలని కోరారు. రాష్ట్రము గాడిలో పడాలంటే చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావాలని అయితేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రహిమాన్, మైనారిటీ ఆర్గనైజ్ సెక్రటరీ మంజూరు అహమ్మద్, ఐడీపీ ఛాంపియన్ మణికంఠ తదితర్లు పాల్గొన్నారు.

# వికేంద్రీకరణ పేరుతో వైసీపీ నాటకాలాడుతోంది

### బొబ్బిలి చిరంజీవులు




విశాఖపట్నం(చైతన్యరథం), అక్టోబర్ 15: వికేంద్రీకరణ పేరుతో వైసీపీ నాటకాలాడుతోందని పార్వతీపురం ఇన్‌ఛార్జ్ బొబ్బిలి చిరంజీవులు పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ ఆంధ్రప్రదేశ్ మళ్ళీ మోసపోదు -వైసీపీ బారి నుండి ఉత్తరాంధ్రని కాపాడుకుందాం, అనే నినాదంతో ఉత్తరాంధ్ర తెలుగుదేశంపార్టీ నాయకు లతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పార్వతీపురం నియోజకవర్గం ఇంచార్జ్ బొబ్బిలి చిరంజీవులుతోపాటు నియోజకవర్గం నాయకులు అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకటనాయుడు, పార్వతీపురం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బోను దేవి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

### "అమరావతి టు అరసవెల్లి" మహా పాదయాత్రను అడ్డుకుంటే

# చరిత్ర హీనులుగా మిగిలిపోతారు

## గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు



గురజాల(చైతన్యరథం), అక్టోబర్ 15: ఆంధ్రుల కలల రాజధాని అమరావతినే రాజధానిగా కొనసాగించాలని, అమరావతి రైతులు, మహిళలు చేస్తున్న "అమరావతి టు అరసవెల్లి" మహా పాదయాత్రను అడ్డుకుంటే చరిత్ర హీనులుగా మిగిలి పోతారని పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్రకు పోటీగా వైసీపీ మంత్రులు, వైసిపి ఎమ్మెల్యేల సహకారంతోని "విశాఖ గర్జన" పేరుతో వైసీపీ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందన్నారు. విశాఖ గర్జన ఎందుకు? దేనికోసం చేస్తున్నారో? తెలుగు ప్రజలు అర్థం చేసుకుంటారని తెలిపారు. వికేంద్రీకరణ పేరుతో సీఎం జగన్ ఈ మూడేళ్లలో రాష్ట్రంలో ఏమీ అభివృద్ధి చెయ్యకపోగా, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నాడన్నారు.. రాష్ట్రంలో పరి పాలన గాడి తప్పిందని, ప్రజల్లో గందరగోళం తప్ప మరొకటి లేదన్నారు. గ్రామ సర్పంచుల ఖాతాలను ఖాళీ చేస్తూ, ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం మరొక విధంగా ఖర్చు చేస్తుందని చెప్పారు. గ్రామాల్లో రహదారులు, దోమల నివారణకు ఫాగింగ్, వీధి దీపాలు వెయ్యలేని స్థితిలో పంచాయతీలలో పాలన సాగుతుం దని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి హయంలో గ్రామాలు అభివృద్ధి చెందాయే తప్ప వైసీపీ పాలనలో ఏం సాధించలేదని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో సమాన అభివృద్ధి చేశాం. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కియా కంపెనీ, ఐటీ రంగాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మూడేళ్ల వైసీపీ పాలనలో ఉన్న పథకాల పేర్లు మార్పు తప్ప కొత్త పథకాలు, కొత్త పరిశ్రమలు తెచ్చింది ఏమీ లేదన్నారు. 25 మంది ఎంపీలు ఉండి రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలో ఏనాడైనా పోరాటం చెయ్యడం గానీ, పార్లమెంట్ లో సమస్యలను ప్రస్తావించిన దాఖలాల్లేవన్నారు. వైసీపీ పేటీఎం బ్యాచ్ ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మూడు రాజధానుల పేరిట ఒకరిపై మరొకరి మధ్య చిచ్చు పెడుతున్నారని చెప్పారు. మూడు రాజధానుల పేరిట ఇప్పటికే విశాఖ ప్రాంతంలో వేల ఎకరాలు దోచుకున్న వైసీపీ నాయ కులు మిగిలిన భూములను కూడా దోచుకో వాలని చూస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు కోరుకునేది ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, తాగునీరు, మౌలిక వసతులు, విద్య, వైద్య సదుపాయాలు. అవన్నీ ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందించడంలో ఘోరంగా విఫలమ య్యిందని తెలిపారు. అమరావతి రైతులు శాంతియు తంగా చేస్తున్న మహా పాదయాత్రకు వైసీపీ పార్టీ తప్ప మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు, అన్ని ప్రాంతాల ప్రజలు పార్టీలకు అతీతంగా మద్దతు తెలుపుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రాజధానిగా అమరావతే కొనసాగుతుందని యరపతినేని జోస్యం చెప్పారు.

## కలాంకు ఘన నివాళులు: రాజగోపాల్ తాతయ్య

(చైతన్యరథం), అక్టోబర్ 15: తాతయ్య మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి భారత రాష్ట్రపతిగా, అద్భుత శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి ఎనలేని సేవలు అందించి ఎందరికోస్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అన్నారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, షేక్ మదార్, షేక్ అన్వర్, పేరం సైదేశ్వరరావు, గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, గెల్లా వైకుంఠేశ్వరరావు, షేక్ మాబ్‌మియా, షేక్ అబుబకర్, గుంజ నరసయ్య, శ్రీను,గోపిలు పాల్గొన్నారు.





## తెలుగుదేశంపార్టీ ఆఫీస్‌లో అబ్దుల్ కలాంకు ఘన నివాళులు

గుంటూరు(చైతన్యరథం), అక్టోబర్ 15:తూర్పు నియోజకవర్గం తెలుగు దేశంపార్టీ ఆఫీస్‌లో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలం జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాల వేసినివాళులు అర్పించిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు మైనారిటీ నాయకులు,టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానాడు విజయవంతానికై బైక్ ర్యాలీ

నరసరావుపేట(చైతన్యరథం), అక్టోబర్ 15: పల్నాడు జిల్లా నరసరావుపేటలో టీడీపీ ఇన్‌చార్జ్ డా.చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ జరిగింది. ఈనెల 19వ తేదీన జరగబోయే టీడీపీ మినీ మహానాడు విజయవంతం కావాలని భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయం నుండి మహానాడు ప్రాంగణము వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ భారీ ర్యాలీలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# వైసీపీ ప్రభుత్వం బీ ఫార్మసీ విద్యార్థుల గొంతు కోస్తోంది

## టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్. అమ్రుల్లా




నెల్లూరు(చైతన్యరథం), అక్టోబర్ 15: విద్యా దీవెన నిధులను మిగుల్చుకునేందుకు డీటెండ్ పేరుతో వైసీపీ ప్రభుత్వం బీ ఫార్మసీ విద్యార్థుల గొంతు కోస్తోందని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్. అమ్రుల్లా పేర్కొన్నారు. తెలుగు నాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ (టిఎన్ఎస్ఎఫ్), అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఎబివిపి) ఆధ్వర్యంలో, జేఎన్టీయూ అనంతపురం యూనివర్సిటీ పరిధిలోని బి ఫార్మసీ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ నెల్లూరు నగరంలోని స్థానిక వీఆర్సీ సెంటర్ వద్ద శనివారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీ ఫార్మసీ విద్యార్థులకు న్యాయం జరగని పక్షంలో అనంతపురం జె.ఎన్.టూ.యూ. యూనివర్సిటీను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ అమ్రుల్లా, ఎబివిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ నలిశెట్టి. రాజశేఖర్ లు మాట్లాడుతూ ముందస్తు సమాచారం లేకుండా అనంతపురం జె.ఎన్.టి.యూ. పరిధిలో దాదాపు 2700మంది బీ ఫార్మసీ విద్యార్థులను తదుపరి విద్యా సంవత్సరానికి పంపకుండా డీటెండ్ చేయడం దారుణం అన్నారు. కరోనా విజృంభణ సమయంలో విద్యార్థులు నాణ్యమైన విద్యను కోల్పోయారు. ఆదు కోవాల్సిన యూనివర్సిటీలు ఇలా విద్యార్థులను వేధించడం సబబు కాదు. కరోనా విజృంభణ సమయంలో బీ ఫార్మసీ మొదటి, ద్వితీయ సంవత్సరం చదివి, నాణ్యమైన విద్యకు దూరమై పరీక్షా ఫలితాలలో వెనుక పడ్డ విద్యార్థులకు తదుపరి విద్యా సంవత్సరంలో కొనసాగేలా అనంతపురం జె.ఎన్.టి.యూ. మినహాయింపు ఇవ్వాలి. నూతనంగా బీ ఫార్మసీ కోర్సులో చేరే విద్యార్థులకు బీ ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలు, జె.ఎన్.టి.యూ. నిబంధనల పట్ల అవగాహన కల్పించి తదనంతరం చర్యలు తీసుకోవాలన్నారు. 90, 80 శాతంకు పైగా ఉత్తీర్ణత శాతం కలిగిన విద్యార్థులు సైతం కొన్ని సబ్జెక్ట్ లలో ఫెయిల్ అయ్యారు. విద్యా దీవెన నిధులు మిగుల్చుకునేందుకు ప్రభుత్వమే విద్యార్థుల పరీక్షా ఫలితాలు తారుమారు చేసేలా యూనివర్సిటీ అధికారులపై ఒత్తిడి చేస్తోం దన్న అనుమానం కలుగుతోందన్నారు. 70మంది ఉండే ఒక్క తరగతిలోనే దాదాపు 50మందికి పైగా బీ ఫార్మసీ విద్యార్థులు అనంతపురం జె.ఎన్.టి.యూ నిర్ణయాలవల్ల నష్టపోతున్నారు. అనంతపురం జె.ఎన్.టి.యూ. యూనివర్సిటీ ఆదేశించిన నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలి. 2019 నుండే ఈ నిబంధనలు అమలులో ఉన్నాయని చెబుతున్న అనంతపురం జె.ఎ న్.టి.యూ 4 ఏళ్లుగా నిద్రపోతోందా? వైసీపీ ప్రభుత్వ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు అన్యాయం చేయడం జె.ఎన్. టి.యూ. యూనివర్సిటీ తగదు. ఒక్క సబ్జెక్ట్ ఫెయిల్అయినా తదుపరి విద్యా సంవత్సరానికి పంపమని, ఒక విద్యా సంవత్సరం పూర్తిగా ఆగిపోతుందని, విద్యా దీవెన వర్తించదని జె.ఎన్.టి.యూ. యూనివర్సిటీ, కళాశాలల యాజ మాన్యాలు తీరిగ్గా ఇప్పుడు చెబుతారా? రాష్ట్రవ్యాప్తంగా బీ ఫార్మసీ కోర్సులు అందిస్తున్న అనేక యూని వర్సిటీలలో బ్యాక్‌లాగ్‌ల పేరిట విద్యార్థులకు ఎలాంటిఇబ్బందులులేవు. అనంతపురం యూనివర్సిటీ ఎందుకుఉత్సాహం చూపుతుందోఅర్థం కావడం లేదన్నారు. బీ ఫార్మసీ విద్యార్థులను రోడ్డుపాలు చేసే నిర్ణయాలను అనంతపురం జె.ఎన్.టి.యూ. వెనక్కితీసుకోవాలి. లేనిపక్షంలో అనంతపురం జె.ఎన్.టి.యూ. ముట్టడికి వెనుకాడమని హెచ్చరించారు.

# అబ్దుల్ కలాం 92వ జయంతి



విజయవాడ(చైతన్యరథం), అక్టోబర్ 15: భారతదేశం గర్వించదగిన అణుశాస్త్ర నిపుణులు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 92వ జయంతి వేడుకలు మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు పిలుపు మేరకు తెలుగుదేశంపార్టీ సెంట్రల్ కార్యాలయంలో సెంట్రల్ నియోజకవర్గ మైనారిటీ సెల్ కమిటీ ఆద్యరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, మైనారటీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ జాన్ వలి పాల్గొని ముందుగా A.P.J అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు... అనంతరం కేకు కట్ చేసి పండ్లు, మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా నవనీతం సాంబశివరావు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతికరంగాల్లో భారతీయ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన క్షిపణి పితామహుడు, నిరాడంబర జీవితంతో భారతీయులందరి హృదయంలో నిలిచిన మహాత్ముడు, మాజీ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నా రు. ఇండియన్ మిస్సైల్ మాన్‌గా పిలవబడే కలాం ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి వాహన ప్రయోగ టెక్నాలజీ అభివృద్ధికి కృషిచేశారని తెలిపారు. రాష్ట్రపతిగా అందించినటువంటి సేవలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్వర్, ప్రధాన కార్యదర్శి sk గౌస్ బాషా, సీనియర్ నాయకులు sk.అస్లాం, sk.బాజీ, sk. సుబాని, sk.బాబు, sk.మహబూబ్ బాషా, sk.వలి, బెజ్జం జయపాల్, ఆలా తారకరామారావు, పలగాని శివ, దాసరి ఉదయశ్రీ, దాసరి దుర్గారావు, పిరియా సోమేశ్వరరావు, నున్న శ్రీను (డాల్డా), బెజవాడ తిరుపతి గౌడ్,పడమటి రామకృష్ణ, బిరుదు పార్థు, ముని అప్పల స్వామి,ఎంకన్న,పోకూరి దుర్గారావు,కొడాలి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అరుదైన గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం

### మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య

విజయవాడ(చైతన్యరథం), అక్టోబర్ 15: నందిగామ పట్టణం మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలం జయంతి సందర్భంగా మైనారిటీ నేతలు, పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతలతో కలిసి అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య. కలామ్ 2002నుంచి 2007 వరకు భారత రాష్ట్రపతిగా తన సేవలను అందిం చారు. కలామ్ ఎప్పుడూ ప్రజల వ్యక్తిగా మెలిగాడు, ప్రజలు కూడా కలామ్‌ని ఆదరించారని ఈ సందర్భంగా తెలియజేసారు.

# నూజివీడు టిడిపి కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి



నూజివీడు(చైతన్యరథం), అక్టోబర్ 15: సామాన్య కుటుంబంలో జన్మించి రాష్ట్రపతి స్థాయి వరకు అంచ లంచెలుగా ఎదిగిన అబ్దుల్ కలాం మార్గం సర్వత్రా ఆచరణీయమని నూజివీడు నియోజకవర్గ తెలుగు దేశంపార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దర బోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు నియో జకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ముద్దరబోయిన వెంక టేశ్వరరావు తెలుగుదేశంపార్టీ నాయకులతో కలిసి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. కార్యక్రమంలో నూజివీడు రూరల్ మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ముసు నూరు రాజా, నూజివీడు పట్టణ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ పసుపులేటి జగన్,నూజివీడు పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మల్లీ శెట్టి జగదీష్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అరి కోటి సంగీతరావు, మాజీ కౌన్సి లర్ కందుపల్లి చెన్నారావు, కౌన్సిలర్ యార్లగడ్డ ప్రసాద్, ఏలూరు లీగల్ సెల్నాయకులు వాకా రాజ్‌కుమార్, మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ ఇబ్రహీం, బీసీ సెల్ నాయకులు తాళం వెంకటేశ్వర రావు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ సుభాని, పట్టణ కమిటీ నాయకులు వజీర్, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు రాయిరంగారావు, యార్లగడ్డ రాధా కుమారి, అబ్దుల్ మునాఫ్, ముళ్ళపూడి రామారావు, సహచర జాతి కమిటీ నాయకులు పెంద్రా దుర్గారావు , పందేటి వెంకటేశ్వరరావు, సమీవుల్లా, వెంకటేష్ మరియు తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఏ.పీ.జే అబ్దుల్ కలాంకు ఘన నివాళులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి భారత రాష్ట్ర పతిగా, అద్భుత శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి ఎనలేని సేవలు అందించి ఎందరికోస్ఫూర్తిగా నిలిచిన మహనీ యుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అన్నారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, షేక్ మదార్, షేక్ అన్వర్, పేరం సైదేశ్వర రావు, గొట్టే నాగరాజు, ఇత్రి నరసింహారావు, గెల్లా వైకుంఠేశ్వరరావు, షేక్ మాబ్ మియా, షేక్ అబు బకర్, గుంజ నరసయ్య, శ్రీను గోపిలు పాల్గొన్నారు.



# ఉమ్మడి కర్నూల్ జిల్లా సర్వ సభ సమావేశం

కర్నూల్(చైతన్యరథం), అక్టోబర్ 15: ఉమ్మడి కర్నూల్ జిల్లా సమావేశంలో కర్నూల్ జిల్లా ఇంచార్జి మాజీ మంత్రి N.అమర్నాథ్‌రెడ్డి, పరిశీలికులు, మాజీ MLA వైకుంఠం ప్రభాకరచౌదరి, కర్నూల్ జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, మీాజ NMD. ఫరూక్, KE.ప్రభాకర్, మాజీ MLA' S BC.జనార్దన్‌రెడ్డి, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, మీనాక్షినాయుడు, గౌరు చరితరెడ్డి, భూమా బ్రహ్మా నందారెడ్డి, BV. జయనగేశ్వర్‌రెడ్డి, ఇంచార్జ్‌లు మాండ్ర శివానందరెడ్డి, తిక్కారెడ్డి, కోట్ల సుజాతమ్మ, ధర్మాన సుబ్బారెడ్డి, TG. భరత్, ఆకేపోగు ప్రభాకర్, KE.శ్యామ్ బాబు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నియోజకవర్గ పరిశీలుకులు, రాష్ట్ర నాయకులతో కలిసి పాల్గొని రాబోయే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల MLC ఎన్నికలపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల MLC అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి.

## గొడ్డలివేటు వేసిన అబ్బాయి జైలుకు వెళ్లడం ఖాయం

### మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు



విశాఖపట్నం, అక్టోబరు 15( చైతన్యరథం): బాబాయ్‌పై గొడ్డలి వేటు వేసిన అబ్బాయ్ జగన్ రెడ్డి జైలుకి పోవడం ఖాయం అని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నిమ్మకాయల అయ్యన్న పాత్రుడు హెచ్చరించారు. మంత్రి అంబటి రాంబాబుకి ట్విట్టర్ లో శనివారం ఆయన కౌంటర్ ఇచ్చారు. అన్ స్టాపబుల్ టాక్ షో కే మీకు తడిచిపోతుంది ఎంటి రాంబాబు అని ప్రశ్నించారు. నువ్వు ఎంత గొంతు చించుకున్నా బాబాయ్‌పై గొడ్డలి వేటు వేసిన జగన్ రెడ్డి జైలుకి పోకతప్పదన్నారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచిన దుర్మార్గుడుగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలవడం ఖాయమని పేర్కొన్నారు.



# బుద్దప్రసాద్ దీక్షభగ్నం, ఆసుపత్రికి తరలింపు

మచిలీపట్నం(చైతన్యరథం), అక్టోబర్ 15: టిడిపి సీనియర్ నేత మండలి బుద్ధ ప్రసాద్ సత్యాగ్రహ దీక్షను పోలీసులు శనివారం రాత్రి భగ్నం చేశారు. బుద్ధ ప్రసాద్‌ను ఆస్పత్రికి తరలించారు. మచిలీపట్నం, అవనిగడ్డ, చల్లపల్లి నుంచి బుద్ధ ప్రసాద్ ఇంటికి భారీగా పోలీసులు తరలివచ్చారు.

వైద్య పరీక్షలు చేసిన కొద్దిసేపటికే 108 అంబులెన్సులో బలవంతంగా తరలించారు.

మండలి బుద్ధ ప్రసాద్ దీక్ష భగ్నం కాకుండా అడ్డుకునేందుకు టీడీపీ శ్రేణులు తీవ్రంగా ప్రయత్నించాయి. అయితే వందలాదిగా పోలీసులు పక్కా ప్రణాళికతో వచ్చి దీక్షను భగ్నం చేశారు. దీక్ష భగ్నంపై టిడిపి నేతలు తీవ్ర నిరసన, ఆందోళన వ్యక్తం చేశారు.

# విశాఖ ఆస్తులను దోచుకోవడానికే రాజధాని పేరుతో నాటకం

**పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జి బికె పార్థసారథి**

పెనుకొండ (చైతన్యరథం), అక్టోబర్ 15: భారతదేశంలో ఎక్కడా 3 రాజధానులు లేవని, జగన్ రెడ్డి చర్యలకు ప్రజలు నవ్వుకుంటున్నారని పెనుకొండ అసెంబ్లీ ఇన్ ఛార్జి బికె పార్థసారధి పేర్కొన్నారు. పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జగన్ రెడ్డి పుణ్యమా అని భారతదేశంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. 2019 నుండి 40నెలల్లో రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని జరగలేదని, జె-టాక్స్ కు భయపడి ఆంధ్రప్రదేశ్ కు గతంలో వచ్చిన కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయయని తెలిపారు. మూడేళ్లలో మూడుఇటుకలు పెట్టని జగన్



3 ప్రాంతాల్లో రాజధానులు నిర్మిస్తామని చెప్పడం తుగ్లక్ చర్యను తలపిస్తోంధని అన్నారు. పెనుకొండలో కియా ప్రరిశ్రమ తెచ్చి వేలమందికి ఉపాధి కల్పించిన ఘనత చంద్రబాబునాయుడుకి దక్కుతుందని అన్నారు. అమరావతి ఆంధ్ర రాజధానిగా ఉండాలని, దానిపై వెనుదిరిగే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని హైకోర్టు, సుప్రీంకోర్టు స్పష్టంగా పేర్కొన్నాయని గుర్తు చేశారు. వైసిపి నేతలు విశాఖలోని సహజ వనరులను, ప్రజాసంపదను దోచుకోవడానికి రాజధాని పేరుతో నాటకానికి తెరలేపారని చెప్పారు. తాతల ఆస్తి పంపకాల్లాగా వైసిపి నేతలు రాష్ట్రాన్ని వాటాలు వేసుకుని పంచుకుంటున్నారని పార్థసారధి ఆరోపించారు. విలేకరుల సమావేశం కురుబ సంఘ నేత కురుబ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# నరేంద్రకు టిడిపి ప్రముఖుల పరామర్శ





గుంటూరు (చైతన్యరథం), అక్టోబర్ 15: సిఐడి పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురైన టిడిపి మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్రబాబును రాష్ట్రవ్యాప్తంగా పార్టీ ప్రముఖులు గుంటూరులోని ఆయన నివాసానికి వచ్చి పరామర్శిస్తున్నారు. సిఐడి పోలీసులను తీరును తీవ్రంగా ఖండిస్తూ నరేంద్రకు అండగా ఉంటామని భరోసా ఇస్తున్నారు. శనివారం నరేంద్రను పరామర్శించిన వారిలో రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రకుమార్, మాజీమంత్రులు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర, ఆలపాటి రాజేంద్రప్రసాద్, గొల్లపల్లి సూర్యారావు, నక్కా ఆనంద్ బాబు, పరిటాల సునీత, పరిటాల శ్రీరాం, ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, సీనియర్ నాయకులు వివివి చౌదరి, బొబ్బిలి బేబీనాయన, గన్ని కృష్ణ, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కోడెల శివరాం, మంతెన నరేంద్రవర్మ, ఆనం వెంకటరమణారెడ్డి, సయ్యద్ రఫీ, మద్దిపట్ల సూర్యప్రకాష్, గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, టిఎన్ టియుసి రఘురామరాజు, ఎస్సీ సెల్ ఎంఎస్ రాజు, టిఎన్ఎస్ఎఫ్ ప్రణవ్, మైనారిటీ సెల్ ముస్తాక్ అహమ్మద్, తెలుగు యువత రవినాయుడు, చరణ్ సాయియాదవ్, మూల్పూరు సాయికళ్యాణి, గుంటుపల్లి శ్రీదేవి, కాశి నవీన్ కుమార్, గూడపాటి శ్రీనివాస్, కదిరి మనోహర్ నాయుడు, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, నల్లపాటి రామచంద్రప్రసాద్, గన్నే ప్రసాద్, దొంతు చిన్న, తెనాలి శ్రీధర్, డాక్టర్ పవన్, జస్వంత్, మద్దిరాల మ్యానీ, కనపర్తి శ్రీనివాస్, పర్చూరి ప్రసాద్, వన్యం శ్రావణి, కొత్త నాగేంద్రబాబు, వట్టికుంట శేషు, చిట్టాబత్తిన చిట్టిబాబు, నూకవరపు బాలాజీ, గోళ్ల ప్రభాకర్, బత్తిన శ్రీనివాస్, ప్రసాద్, గుంటుపల్లి రాజకుమారి, బండారు వంశీకృష్ణ, బుగ్గయ్యచౌదరి, కిలారి వెంకటస్వామినాయుడు, పిఎన్ వి ప్రసాద్, గడ్డం రాజా, అమరావతి జెఎసి నాయకులు పువ్వాడ సుధాకర్, మల్లిఖార్జున రావు, చంటి, చలపతి సురేష్, రావెళ్ల వెంకటయ్య, న్యాయవాదులు గూడపాటి లక్ష్మీనారాయణ, చుక్కపల్లి రమేష్, రాజీవ్ ఆనంద్, మెండా లక్ష్మీనారాయణ, కాళిదాసు, వల్లూరి అనిల్, జమ్మిగుంపల మాధవరావు, వట్టిగుంట భానుతేజ తదితరులు ఉన్నారు.



